
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 15, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




# అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త
ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆమె

2వ పేజీలో..



# ఫలించిన.. పోరాటం

## ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులు విడుదల

- తొలి జీవో కాపీని ముఖ్యమంత్రి కి అందజేసిన మంత్రివర్గ ఉప సంఘం
- ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం
- 59 ఉప కులాలు మూడు గ్రూపులుగా విభజన
- అంబేద్కర్ జయంతి రోజున ఉత్తర్వులు జారీ

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** సుదీర్ఘ పోరాటం చేశారు. పాలకులపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. వరుస ఆందోళనలు చేపట్టారు. సమస్య సాధనకు రాజీలేని పోరాటాలు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు వివిధ స్థాయిల్లో పోరాటాలు చేశారు. గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే మాదిగల సత్తా చూపిస్తామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. హైదరాబాద్, ఢిల్లీ లో ఎన్నో ఉద్యమాలను నిర్వహించారు. తెలంగాణ ఉద్యమానికి మించి ఎమ్మార్పీఎస్ నాయకులు సమస్య సాధనకు పోరు సాగించారు. ఎట్టకేలకు సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది.


కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీ అమలు చేసింది. చి వర్గీకరణ ఉత్తర్వులను జారీ చేసింది. ఇందుకు సంబంధించి జీవో మొదటి కాపీని ఎస్సీ వర్గీకరణ మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జీవో కాపీ ని అందజేసి ఇచ్చిన హామీని నిలుపుకున్నారు. 2026 లో జనగణన గణాంకాలు

# వేటగాళ్ల ఉచ్చుకు.. జాతీయ పక్షి బలి

## పట్టించుకోని సంబంధిత అధికారులు

మర్రిగూడ, ప్రభాతవార్త

మర్రిగూడ పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో ఉన్న గుట్టలు, శివన్నగూడెం ప్రాజెక్టు కాలువ తవ్వకాలు వేటగాళ్లకు నిలయాలుగా మారి, జాతీయ పక్షి నెమళ్లు, అడవి పందులను ఇష్టానుసారంగా చంపినప్పటికీ, ఇక్కడ కనీసం ఆరు నెలలుగా అటవీశాఖ అధికారులు కానీ, సంబంధిత అధికారులు గానీ పట్టించుకోకపోవడం విడ్డూరంగా మారింది. ఎరుగండ్లపల్లి, రాజపేటతండా, వట్టిపల్లి, కొండూరు, గ్రామపంచాయతీల రెవెన్యూ భూములలో ఈ సంఘటనలు చోటు చేసుకోవడం కోకొల్లలు. విద్యుత్ సరఫరా




ఆరు నెలలుగా మూసేసిన అటవీశాఖ క్యాంప్ ఆఫీస్



వేటాడిన జాతీయ పక్షి ఈకలు

2 లో..

**దళితుల అభ్యున్నతిలో భాగంగా గత ఐదేళ్ల క్రితం ఎంపిక చేసి లబ్దిదారులకు ఇచ్చిన ప్రొసీడింగ్స్‌కు అతి..గతి లేకుండా పోయింది. ఏ ప్రభుత్వం, ఏ పాలకులు మారినా దళితుల తలరాతలు మాత్రం మారడం లేదన్న ఆవేదనతో దళిత కుటుంబాల్లో వ్యక్తమౌతున్నాయి.**

భువనగిరి, ప్రభాతవార్త




# ఆ ప్రొసీడింగ్స్.. బుట్టదాఖలేనా?

- ఐదేళ్లుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ కాని సబ్సీడి రుణం
- పాలకులు మారితే పాలసీలు మారుతాయా..

యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల పరిధిలో గల 421 గ్రామ పంచాయతీల్లో సుమారుగా 353 మంది లబ్దిదారులను ఎంపిక చేసి రూ.5.56 కోట్ల నిధులను సబ్సీడిపై పంపిణీ చేసేందుకు లబ్దిదారులను గుర్తించారు. గ్రామ స్థాయిలోని గ్రామ సభలతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో, మండల పరిషత్ విభాగాల ఆధ్వర్యంలో లబ్దిదారులను ఎంపిక చేసి బ్యాంకర్ల సమక్షంలో గుర్తించిన లబ్దిదారుల వివరాలను జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా అందజేశారు. క్షేత్ర స్థాయిలో ఎంపిక చేసిన లబ్దిదారులకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు అప్పటి కలెక్టర్ నేరుగా లబ్దిదారులకు రుణాల మంజూరు పత్రాలను అందజేశారు.

2వ పేజీలో..

## ఫలించిన పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

అందుబాటులోకి వచ్చాక రిజర్వేషన్లు పెంచుతామని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పుతో మొదలైన గత ఏడాది ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభమైన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ఎట్టకేలకు ఉత్తర్వులు జారీ జీవో కాపీ ముఖ్యమంత్రికి అందజేయడంతో ప్రక్రియ ముగిసింది. మాదిగలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ జయంతి రోజున ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది అంటున్నారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలోని అంశమని రాష్ట్ర ప్రభుత్వాలే చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1 న తీర్పు వెల్లడించింది. ఈ క్రమంలో స్పందించిన ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ ముందుగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తామని శాసనసభలో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఎస్సీ వర్గీకరణ నిమిత్తం ప్రభుత్వము మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉప సంఘం సంబంధిత అధికారులతో పలుసార్లు సమీక్షలు ఏర్పాటు చేసి న్యాయపరమైన చిక్కులు లేకుండా వర్గీకరణ చేపట్టాలంటే ఏకసభ్య కమిషన్ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జస్టిస్ షమీం అక్తర్ తో ఏక సభ్య కమిషన్ నియమించింది. గత సంవత్సరం నవంబర్ 11న బాధ్యతలు చేపట్టిన కమిషన్ అన్ని వర్గాల నుంచి వినతులు స్వీకరించి ఉమ్మడి జిల్లా కేంద్రాలుగా పలువోట్ల పర్యటించింది. పూర్తిస్థాయిలో అధ్యయనము చేసిన తర్వాత మంత్రివర్గ ఉప సంఘానికి ఈ సంవత్సరం ఫిబ్రవరి 3న నివేదిక అందజేసింది. ఫిబ్రవరి 4న అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అనంతరం కమిషన్ క్షేత్రస్థాయిలో అభ్యంతరాలు వినతులు స్వీకరించేందుకుగాను మరి కొంత సమయం ఇచ్చింది. ఆ తర్వాత తుది నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించారు. నివేదికలోని సిఫారసులకు అనుగుణంగా ప్రభుత్వము ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించి మార్చి 18న శాసనసభలో ప్రవేశపెట్టింది. బిల్లుపై చర్చ జరిగింది. విధానసభ, విధాన పరిషత్ లో చర్చలు చేశారు. ఉభయ సభలు ఆ తర్వాత ఆమోదించాయి. బిల్లు ను గవర్నర్ ఆమోదించారు. ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులను ప్రభుత్వము జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారము రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఎస్సీలకు 15!! రిజర్వేషన్లు అమలు చేస్తారు. 2026 సంవత్సరంలో జనగణన అనంతరం రిజర్వేషన్లను పెంచనున్నారు. ఎస్సీలలోని 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ముఖ్యమంత్రి కి అందజేసిన జీవో కాపీలో పేర్కొన్నారు. ప్రథమ గ్రూపులో ఒక శాతం రిజర్వేషన్లు ద్వితీయ గ్రూపులో 9!! తృతీయ గ్రూపులో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తారు. ప్రథమ గ్రూపులో సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా అత్యంత వెనుకబడిన పట్టించుకోనిది 15 కులాలు ఉన్నాయి. ద్వితీయ గ్రూపులో మధ్యస్థంగా లబ్ధి పొందని వి వరిగణలోకి తీసుకుంటారు. ఇందులో 18 కులాలు ఉన్నాయి. తృతీయ గ్రూపులో మెరుగైన ప్రయోజనము పొందినవి పరిగణలోకి తీసుకుంటారు. ఇందులో 26 కులాలు ఉన్నాయి. ఈ గ్రూపులకు రోస్టర్ పాయింట్ లు కూడా కేటాయించారు. ఉత్తర్వుల్లో విధివిధానాలను రూపొందించారు. జీవో కాపీ ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారము హైదరాబాదులో సంఘం సభ్యులు సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మం త్రులు రాజనర్సింహ సీతక్క పొన్నం ప్రభాకర్ ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం తదితరులు పాల్గొన్నారు. వర్గీకరణ అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ మాత్రమేనని మంత్రివర్గ ఉప సంఘం పేర్కొంది. గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినప్పటికీ అమలు విషయంలో బిల్లు ఆమోదించే విషయంలో స్పందించలేదు. ఏక సభ్య కమిషన్ 199 పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. 82 రోజులు కాలంలో ప్రభుత్వానికి కమిషన్ నివేదిక సమర్పించింది. ప్రజల నుంచి వచ్చిన నివేదికలను, విజ్ఞప్తులను స్వీకరించి పరిశీలించింది. తుదకు ఎస్సీ ఉప కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించింది. సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగాలు రాజకీయాల్లో ప్రాతినిధ్యం ఆధారంగా గ్రూపులుగా నిర్ణయించారు. ఏది ఏమైనప్పటికీ తమ పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకులు అంటున్నారు. పలుచోట్ల స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకము అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రభుత్వమని ఏ విషయంలో వెనకడుగు వేసేది లేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఐక్యతతో పనిచేస్తూ సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ క్రమానుగతంగా అమలు చేస్తున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గుర్తు చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ జీవో కాపీని విడుదల చేయడం పట్ల మాదిగలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## వేటగాళ్ల ఉచ్చుకు జాతీయ పక్షి బలి

(మొదటి పేజీ తరువాయి..)

రాత్రి వేళల్లో అర్థాంతరంగా నిలిచిపోవడానికి పందులను సంహరించడానికి వినియోగిస్తున్న కరెంట్ తీగలే కారణమని, గతంలో విద్యుత్తు సంబంధిత అధికారుల నుండి బట్టబయలు అయింది.. జాతీయ పక్షులు నెమళ్లను మట్టుపెట్టడానికి, ఉచ్చులు, కరెంటు, విషతుల్యమైన ఆహారాన్ని వినియోగిస్తున్నారని మండల వ్యాప్తంగా పలు ఆరోపణలు ఉన్నాయి.. ఇటీవల చంపబడిన జాతీయ పక్షి నెమళ్ళ అవశేషాలు, ఈకలు అటవీ పందులను మాట్టిన జాడలు కనిపించడంతో, అసలు నిజాలు బట్టబయలయ్యాయి.. శివన్నగూడెం రిజర్వాయర్ కోసం తవ్విన కాలువల్లో జాతీయ పక్షి నెమలి ఈకలు చూపరుల మనసును కలచి వేస్తుంది.. వేటగాళ్ల వారి కోడ్ భాషలో హెలికాప్టర్ దొరికింది కావాలా అంటూ ఫోన్ లు చేసుకోవటం సాంప్రదాయంగా మారింది. వీటితో పాటు ఉడుములు, పక్షులు, జింకలను సైతం వేటాడుతున్నారని సమాచారం.. అడవి పందుల కోసం, పేలుడు పదార్థాలను పెట్టడంతో మనుషుల చేతులు పేలిపోయిన సందర్భాలు, సాదు జంతువులు మృత్యువాత పడిన సంఘటనలు మర్రిగూడలో చోటుచేసుకున్నాయి.. అడవి పందుల నాటు బాంబులు తయారు చెయ్యటంలో, మర్రిగూడ మండల పరిధిలోని గట్టుప్పల్ మార్గాన ఓ గ్రామంలో విచ్చలవిడిగా తయారు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.. బహిర్గతంగానే మంచాలపై వాటిని ఎండబెడుతూ, ప్రజలను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.. ఉచ్చులు, రాత్రిపూట లైట్ లు, నాటు బాంబులతో అనేక అటవి జంతువులు కనుమరుగవుతున్నాయి.. మార్కెట్ లో అడవి జంతువుల మాంసానికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో, వేటగాళ్లకు పట్టిందే బంగారంగా మారింది. ఇంత జరుగుతున్నా అటవీ శాఖ అధికారులు మాకేమీ సంబంధం లేదనే విధంగా ప్రవర్తిస్తున్న తీరు, సభ్యసమాజం తలదించుకునేలా కనపడుతుంది. ఇకనైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోతే, ఇక అటవీ జంతువులను ఫోటో లలో, జూ పార్కుల్లో చూడటం తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.. గత ఆరు నెలలుగా మర్రిగూడ ఫారెస్ట్ క్యాంప్ ఆఫీస్ ను మూసివేసి, విధులు నిర్వహించకుండా, చాటు మాటుగా ఉన్న ఇండ్లల్లో, మండలంలోని బొగ్గు సరఫరా యజమానులకు, సామిల్లు యజమానులకు పర్మిట్ లు ఇవ్వడం, లైసెన్స్ లు రెన్యువల్ చెయ్యటం సరికాదని అటవి అధికారులను, ప్రభాత వార్త మందలించిన సందర్భాలు చాలానే ఉన్నాయి..

# ఘనంగా అంబేద్కర్ జయంతి



హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్14,ప్రభాతవార్త: సూర్యాపేటజిల్లా హుజూర్‌నగర్ మండలంలో బిఆర్ అంబేద్కర్ జయంతి ని సోమవారం ఘనంగా నిర్వహించారు.బూరుగడ్డ గ్రామం లో షేక్ అలీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలోని పేదలకోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.దేశంలోని ప్రతి వ్యక్తి కి ఓటు హక్కు కల్పించాలని అంబేద్కర్ సూచించాడని చెప్పారు. కార్యక్రమంలో గండు సైదులు, కే గోపాల్,యరగాని వెంకన్న, సురభి కుశల్, ఆవుల చంద్రయ్య ,ఏనుగుల సత్యనారాయణ, సురభి శివ, బుద్ధిమట్టయ్య ,తోకల సైదులు పాల్గొన్నారు .

## ఆ ప్రొసిడింగ్స్ బుట్టదాఖలేనా

(మొదటి పేజీ తరువాయి..)

ఐదేళ్ళ గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏ ఒక్క లబ్దిదారుడికి ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ నిధులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిన దాఖలాలు లేకుండా పోయాయి. అప్పటి నుంచి నేటి వరకు అనేక మంది లబ్దిదారులకు ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ నిధుల విడుదల కోసం అటు బ్యాంకర్లు, ఇటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దృష్టిని నెలకొన్న కనికరించాల్సిన నాథుడే కరువయ్యాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 2020-21 ఆర్థిక సం.రంలో సుమారుగా 5800 మంది లబ్దిదారులను సబ్సిడీ రుణాల కింద ఎంపిక చేశారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 353 మంది లబ్దిదారులకు రూ.5.56 కోట్ల నిధులు మంజూరు చేస్తే అందులో రూ.4.02 కోట్లను సబ్సిడీ రూపకంగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. నల్లగొండ జిల్లాలో 1019. సూర్యాపేట జిల్లాలో 632, యాదాద్రి భువనగిరి జిల్లాలో 459 మంది లబ్దిదారులను ఎంపిక చేసేలా ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

### పాత ప్రొసిడింగ్స్ మాటేమిటీ..

గత ఐదేళ్ల క్రితం నిలువ నీడలేని దళిత సమాజిక వర్గాల నుంచి ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాల కింద లబ్దిదారులను ఎంపిక చేశారు. రుణాలు మంజూరు అయినట్లు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. గతంలో ఇచ్చిన పాత ప్రొసిడింగ్స్ జోలికి వెళ్లకుండా రాజీవ్ వికాస్ పథకం కింద వీటికి దరఖాస్తు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో లబ్దిదారులుగా ఎంపికై ప్రొసిడింగ్స్ పొందిన లబ్దిదారులు తీవ్ర గందరగోళానికి గురౌతున్నారు.

### పాలకులు మారితే పాలసీలు మారుతాయా..

రాజ్యాంగం ప్రకారం దళితుల అభ్యున్నతి కోసం చట్ట సభల్లో కేటాయించిన బడ్జెట్ అమల్లో భాగంగా ఎంపిక చేసిన తమకు సబ్సిడీ నిధులను విడుదల చేయకుండా తిరిగి కొత్తగా దరఖాస్తులు ఎలా చేసుకోమంటారని పలువురు దళిత సమాజిక వర్గానికి చెందిన లబ్దిదారులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పాలకులు మారితే తమ అభ్యున్నతి కోసం అమలు చేసే పాలసీలను ఎందుకు మార్చుతున్నారని దళిత సమాజాకి వర్గానికి చెందిన కుటుంబ సభ్యులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి..)




నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఒ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఎఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఎఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ , నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు ,ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్సీలు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

*పెద్దవూర ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



పెద్దవూర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, కెవిపిఎస్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, హక్కుల ప్రధాత, ఆత్మగౌరవ పతాక, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్.. గారి 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ విశ్వమంతటి ఖ్యాతిని గడించిన సామాజిక వైతాళికుడు చరిత్ర గతిని, గమనాన్ని మార్చిన తాత్వికుడు,సమసమాజపు స్వాప్నికుడు , ఆకాశమంతటి ఆశయ శిఖరమైన అంబేడ్కరుఖి ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలని,,ప్రతి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారు వదిలిన ఆత్మగౌరవ హక్కుల రాజ్యాధికార రథాన్ని ముందుకు నడుపాలని,అసమానతలు లేని నూతన సమ సమాజ నిర్మాణం దిశగా అణగారిన వర్గాలు అందరూ ఏకమై పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ ఆడెపు నాగార్జున మాదిగ, కెవిపిఎస్ నాయకులు దుబ్బ పరమేష్,, , దొంతాల నాగార్జున, మాల మహానాడు అధ్యక్షులు సీనియర్ నాయకులు, మద్దూరి శ్రీనివాస్,, బూరుగు భీమయ్య, బీసీ నాయకులు మాజీ సర్పంచులు వీరబోయిన ఎంకన్న యాదవ్,,వెంకటేశ్వర్లు యాదవ్,,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మల్లె పెల్లి నరేందర్, తరి పెద్ద నాగయ్య, కళామండలి నియోజకవర్గ అధ్యక్షులు, కుక్కమూడి ముత్యాలు మాదిగ, మద్దూరి సతీష్ కుమార్, తుమ్మ శ్రీను సీనియర్ నాయకులు, మండాది సైదులు, తరి ఏడుకొండలు, దుబ్బ రమేష్,, దొరే పల్లిమల్లయ్య,, బుడిగపాక సత్యనారాయణ,ఎర్ర చంద్రయ్య, ఎలిమినేటి వెంకన్న, తుడుం రాకేష్,, తదితరులు పాల్గొన్నారు

## వరంగల్లో జరిగే టిఆర్ఎస్ బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*పెద్దవూర ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



వరంగల్లో ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్ అన్నారు. సోమవారం భారత రాష్ట్ర సమితి ఏప్రిల్ 27 న తలపెట్టిన చలో వరంగల్ మహాసభ పోస్టర్ ను మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ లో జరిగే సభకు కార్య కర్తలు, నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ గారు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రామావత్ రవి నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు రమావత్ శ్రీకర్ నాయక్,..మాజీ సర్పంచ్లు రావుల శ్రీను, వెంకటయ్య, వీరబోయిన వెంకటయ్య, మాజీ ఎంపిటిసి బుడిగపాక లక్ష్మణ్ ,బుడిగపాక సత్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్ ఎల్లయ్య , చంద్రయ్య, పరమేష్ ,యువ నాయకులు రాకేష్ , రాజు నాయక్, బిచ్చు చందులాల్ , వెంకటేశ్వర్లు , శ్రీను, వెంకన్న ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## డిండి లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**డిండి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి జయంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సై రాజు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లె



శైలేష్ మేకల కాశన్న గుర్రం రాములు, ఏటి కృష్ణ ఎదుర్ల విజయకుమార్ వెంకటేష్, ఎంఎ ఖలీమ్, పోలం లక్ష్మణ్, తండు చంద్రయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, వెంకటయ్య, సుధాకర్, బలుముల ప్రేమ్, బాలస్వామి, ప్రవీణ్ ప్రమీల ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితులకే కాదు... దేశానికే మార్గదర్శి..


*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 14*



నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 134 వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంట్రాక్టర్ నరసింహ, ఎమ్మార్పీఎస్ నాయకులు మందా!!!నంజీవ!!!య్యహిల్ కాలనీ బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మొదట పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి ఎన్నో సేవలు చేశారని భారత రాజ్యాంగాన్ని ఎంతో పటిష్టంగా రచించినందువలన నేటికీ ఆయన మార్గము మన అందరం నుసరిస్తున్నామని ఆయన సేవలు చాలా గొప్ప వని ఆయన సేవల గురించి స్మరించారు. అంబేద్కర్ కేవలం దళిత నాయకుడే కాదని యావత్ భారతదేశానికే మార్గదర్శకుడని. బడుగు బలహీన వర్గాల కోసం అతను చేసిన పోరాటం మామూలు పోరాటం కాదని ముఖ్యంగా స్త్రీల హక్కుల కోసం, కార్మిక చట్టాల కోసం పోరాడిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రెసిడెంటు పయర్థ బాబు రావు, వర్కింగ్ ప్రసిడెంట్ గుంటి కోటేశ్వరరావు,బత్తుల ప్రకాష్, మర్రి నరేందర్, కాంట్రాక్టర్ పయర్థ లక్ష్మయ్య, హైకోర్టు అడ్వకేట్లు, ధర్మపురి అభిరామ్, పద్మారావు, రవి కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద సంజీవయ్య, మంద రఘువీర్ ఆదాసు విక్రమ్, అలిపిరి శ్రీనివాస్, ల్యాబ్ కోటేశ్వరరావు, నిర్మల, బంజారా నాయకులు సభవత్ చంద్రమోళి, జంగా శ్రీనివాస్, యాళ్ళ విజయ్, వెంకటసుబ్బయ్య, ముస్లిం మైనారిటీ నాయకులు ఇక్బాల్, షేక్ గౌస్,!!!షేక్ అస్గర్ ఎ సుభాని, కాసిం, అబ్దుల్ గని, హమీద్ లు పాల్గొన్నారు

## నిడమనూరు మండలంలో రాజీవ్ యువ వికాసం మొత్తం దరఖాస్తులు1109


*నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 14*



నిడమనూరు మండలంలో యువ వికాసము దరఖాస్తులు సోమవారం ఒక్కరోజే 447 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. నేటికీ మొత్తం దరఖాస్తులు1109 వచ్చినట్లు ఎంపీడీవో భువనగిరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, సెక్రటరీలు సునీత, నరసింహ చారి, జూనియర్ అసిస్టెంట్ శశాంక్, మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి


**హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 14:**



హాలియా మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు వేముల రామస్వామి ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ లో అంబేద్కర్ జయంతి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మువ్వా అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన త్యాగం చాలా గొప్పది భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని క్రుషి చేసిన మహానుభావుడు యవరు తప్పు చేసిన ప్రశ్నించే హక్కును కల్పించిన వ్యక్తి ప్రతి పేదవాడు చదువు తున్నాడు అంటే ఆయన త్యాగమే ఉద్యోగం రాజకీయంలో కూడా ముందుకు వెళుతున్నారు అంటే అది ఆయన క్రుషి మహిళలు కూడా ధైర్యంగా ఉంటున్నారు అంటే అది ఆయన ముందు చూపు అంబేద్కర్ గారు దేశానికే నాయకుడు ఈరోజు ఆయన రాజ్యాంగం మన దేశంలోనే కాదు ప్రపంచానికే ఆయన ఇన్స్ప్రేషన్ ఆయనే నేటి బాలలకు యువతరానికి స్ఫూర్తి అందుకే ప్రతి ఒక్కరూ చదువుకోని అంబేద్కర్ అంతటి వారు అవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉద్దూరి నర్సింహారెడ్డి, కొట్టె శ్రీను, మంద తిరుపతయ్య, కంచర్ల వెంకన్న, దాసరి శ్రీను, వర్దపాక బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## శివాలయానికి విరాళం అందజేత



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:** హాలియా మున్సిపాలిటీలోని శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వరస్వామి సన్నధానంలో సోమవారము పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి ఆలయ అభివృద్ధిలో భాగంగా గ్రానైట్ కు దాతలు పిల్లి తిరుపతయ్య చంద్రకళ గారు తమవంతుగా 50,116ల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, ఉపాధ్యక్షులు బందిలి పెద్ద సైదులు, తేలపో లు శేఖర్, యాద సతీష్ కుమార్ గాయకవాడ శ్రీమన్నారాయణ గడ్డం మహేష్, కేలమ్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR**
**O.S.No. 1328 of 2018**

**Between:**
Sama Sekhar Reddy & another ..**Plaintiffs**
**And**
D.Vishnu Vardhan Reddy & others ..**Defendants**

To,
D-1. D.Vishnu Vardhan Reddy S/o Srinivas Reddy, Aged: 48 Years, Occ: Business. R/o H.No. 12-244, P & T Colony, Medipally, Ranga Reddy District.
D-2. D. Hemalatha @ Vanitha W/o Srinivas Reddy, Aged: 45 Years, Occ: Business R/o H.No. 12-244, P & T Colony, Medipally, Ranga Reddy District
D-3. P.Harsh S/o P.Giri, Aged:38 Years, Occ: Business R/o H.No.3-12/50/a, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
(Respondents 1,2 & 3 rep by G.P.A Holder, Vatna Nishat S/o Late Bikshapathi Aged: 41 Years, R/o H.No.14- Kodanda Ram Nagar, Near Sai Baba Temple, Dilsukhnagar, Hyderabad)
D-4. K.Vijayasena Reddy S/o Rayan Reddy, Aged:61 Years, Occ: Pvt Service.
D-5. K.Radha W/o Vijayasena Reddy, Aged:53 Years, Occ: Business, R/o H.No.1-9-295/27/2/a, Vidya Nagar, Hyderabad
D-6. S.Srinivas Reddy S/o Ram Reddy, Aged:54 Years, Occ: Business R/o H.No.11-14-244, Plot no.16, Road No.1, New Haripuri Colony, Saroornagar Mandal, Ranga Reddy District.
D-7. P.Madhupal Reddy S/o P.Sanjeeva Reddy Aged:41 Years, Occ: Business R/o Plot No.80/B, Raod No.3, Green Hills Colony, Saroornagar Mandal, Ranga Reddy District.
D-8. A.Ravinder S/o. A.Dhananjeya, Aged 53 years, Occ: Business R/o. H.No.7-2-282/1, Sagar Road, Ibrahimpatnam (V) & (M), R.R.District,
D-9. K.Damodhar Reddy S/o K.Janga Reddy, Aged:68 Years, Occ: Business R/o H.No. 1-5, Choutuppal Village, Yadadri-Bhuvanagiri District.
D-10. K.Vishnu Vardhan Reddy S/o K.Yadi Reddy, Aged:52 Years, Occ: Business R/o Plot No. 45 & 46, KGR Colony, Yadava Reddy Gardens, Karmanghat, Hyderabad.
D-11. P.Bhoopal Reddy S/o P. Chandra Reddy, Aged:55 Years, Occ: Business, R/o H.No.11-13-805/1/2, Green Hills Colony, Saroornagar, Hyderabad.
D-12. P. Venkateshwarlu S/o P.Tirupathaiah, Aged:48 Years, Occ: Business R/o H.No. 17-687, B.N.R Colony, Devarakonda, Nalgonda District.
D-13. A.Sreenivas S/o. A.Dhananjeeva, Aged 47 years, Occ: Business
D-14. A.Murali S/o. A.Dhananjeeva, Aged 43 years, Occ: Business
(Both R/o. H.No.7-2-282/1, Sagar Road, Ibrahimpatnam Village & Mandal, R.R.District)
D-15. K.Mahalakshmi D/o K.Ashok Reddy, Aged:23 Years, Occ: Student R/o H.No.2-6/9A, Lakshma Reddy Colony, Uppal Village, Medchal-Malkajgiri District.
D-16. B.Sai Siddhartha S/o. late Srinivas Rao, Aged: 31 Years, Occ: Advocate, R/o. H.No.4/1/5/1, Budha Nagar Colony, Peerzadiguda Village, Medipally Mandal, Medchal Malkajgiri District.
D-17. K.Ashok Reddy S/o Late Srinivas Rao, Aged:55 Years, Occ: Business, R/o H.No.2-6/9/A, Lakshma reddy Colony, Uppal Village, Medchal-Malkajgiri District.
D-18. D.Malla Reddy S/o Raji Reddy, Aged:54 Years, Occ:Business R/o H.No.2-9-44/4, Jamikunta Village & Mandal, Karimnagar District.
D-19. Nampally Mahesh S/o Sheshaiah, Aged:43 Years, Occ: Business, R/o H.No.C-91, HUDA Colony, Besides Huda Complex, Kothapet, Saroornagar, Hyderabad.
D-20. Marupally Vijay S/o. Narsa Goud, Aged 43 years, Occ: Business, R/o. H.No.6-1-285/3 & 3/A, 2nd Floor, Srilakshmi Nilayam, Padma Rao Nagar, Hyderabad.
D-21. Y.Vinay Goud S/o. Balraj Goud, Aged: 37 Years, Occ: Business, R/o. H.No.1-55, Anand Nagar, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri District.
D-22. Keshava Ram Rajkumar S/o Anjaneyulu, Aged:41 Years, Occ: Business, R/o Flat No.101, Maa Residency, Mallapur, Medchal-Malkajgiri District.

The Defendants may please take notice that the OS. No. 1328 of 2018 on the file of the Hon'ble III Addl. District Judge, R.R District, At: L.B. Nagar filed for the Declaration and Perpetual Injunction is restored by the Hon'ble Court vide orders in I.A. No. 811 of 2021 Dated 27/01/2025 by setting aside the Dismissal Order Dated 25/02/2021 and the same is posted on 29/04/2025 at 10:30 A.M for your appearance. You may appear in person or through pleader duly instructed, failing which the proceedings shall proceed Ex-Parte.

**// BY ORDER OF THE HON'BLE COURT //**

**M/s. RAKESH SANGHI**
**K.RAMCHANDER REDDY**
Advocates,
C-308, 3 rd Floor, Upasana, 4-1-970, Ahuja Estate,
Abids, Hyderabad – 500001. **Cell: 9848128830**




# రాజ్యాధికారాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

*కోదాడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

ప్రజలందరికీ రాజ్యాధికారం హక్కు కల్పించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాలు ,మతాలు, వర్గాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికీ అందేలా రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ఆధారంగానే పరిపాలన జరిగిందని, ఇటీవల అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్రంలో పరిపాలన కొనసాగుతుందని తమ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎదుర్కొంటామన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ మంచి రాజ్యాంగం రాశారని ఆ రాజ్యాంగాన్ని పాటిస్తేనే ఆయనకు ఘనమైన నివాళులు అర్పించినట్లన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్



రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ కుల గణన లకు కృషి చేశారని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. కోదాడ అంబేద్కర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని దళిత ఐక్యవేదిక నాయకులు కోరగా అంచనాలు వేయించి సిద్ధం చేస్తే వెంటనే మంజూరు చేస్తానన్నారు. మున్సిపాలిటీలో తొలగించిన కామాటీలను తిరిగి తీసుకునేందుకు రాష్ట్ర సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్నారని, త్వరలో తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. కోదాడలో బస్టాండ్ నిర్మాణానికి, చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఆకుపాములలో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడంతో పాటు కోదాడలో అండర్ డ్రైనేజీ సిస్టం నిర్మాణానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 450 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు చింత బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కంభంపాటి శ్రీను, గంధం యాదగిరి, కత్తి వెంకటేశ్వర్లు, చీమ శ్రీను, గంధం పాండు, పంది తిరపయ్య, గంధం బంగారు, నెమ్మది సురేష్, పిడమర్తి బాబురావు, ఎర్పుల చిన్ని, పారా సీతయ్య,వంటిపులి వెంకటేష్, బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, గంధం యాదగిరి కుడుముల లక్ష్మీ ్మనారాయణ, గాలి శ్రీనివాస్ నాయుడు, పైడిమర్రి సత్తిబాబు, ఒరుగంటి ప్రభాకర్, వంగవీటి శ్రీనివాస్, గరినే శ్రీధర్, యలమర్తి రాము, కర్ల విజయరావు , ఏపూరి సత్యరాజు, సోమపంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన రికార్డు సాధించిన అవిజ్ఞ

*నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*



నడిగూడెం గ్రామ పురోహితులు వారణాసి మురళీ మోహన శర్మ మనవరాలు లక్షీ ్మనారాయణ, స్రవంతిల కుమార్తె అవిజ్ఞ అరుదైన రికార్డు సాధించారు. రవీంద్రభారతిలో ఈ నెల 12న నిర్వహించిన అన్నమాచార్య కీర్తనల ప్రదర్శనలో 108 పాటలను 18 నిమిషాల్లో ప్రదర్శించిన పోటీల్లో పాల్గొని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందారు. అరుదైన రికార్డు సాధించిన చిన్నారి అవిజ్ఞ ను పలువురు అభినందించారు. తన ప్రదర్శన గాను సర్టిఫికెట్ మెమొంటోను నిర్వాహకులు నుంచి అందుకున్నారు. గతంలో రవీంద్రభారతిలో అన్నమాచార్య జయంతి ఇతర కార్యక్రమాల్లో అవిఘ్న పాల్గొని తన ప్రదర్శనలు ఇచ్చారు. ప్రస్తుతం మూడవ తరగతి చదువుతున్న అవిజ్ఞ తన ప్రదర్శనతో ఆకట్టుకుంటుంది.

## అనాధాశ్రమంలో అన్నదానం

*నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*



బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డా "బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తెల్లబల్లి గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ అలుపెరుగని దీరుడు వెనకబడిన వర్గాలకై అణగారిన జీవితాలు రూపు మార్చడానికి బడుగు బలహీన జాతులకోసం ఎనలేని సేవ చేశారని మనకు రాజ్యాంగం రాశారని ఆయన ఆశయాలు నేటి యువత ఆచరించాలి అని మాట్లాడారు.అంబేద్కర్ యూత్ సభ్యులు కోదాడ లో ఉన్నటువంటి అనాధ ఆశ్రమం లో కేక్ కట్ చేసి వారి అంబేద్కర్ జన్మదిన వేడుకలు, తదనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు, మధు, గోపి, దాస్, ఉపేందర్, రమేష్, రాహుల్,తరుణ్, పున్నయ్య,వంశీ, అజ య్, వెంకటేష్,అఖిల్, కిషోర్, సంతోష్, కార్తిక్,రాకేష్,నవీన్, మనోజ్,లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వ ఎంపీడీవో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్,ఎంఈఎఫ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచ మేధావి,గొప్ప దార్శనికుడు, భారతదేశ దిక్సూచి, అందరివాడైన అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.రత్నవరంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్థానిక గురుకుల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ, బాణాల నాగరాజు, సుధాకర్ , కొల్లు రామారావు, బెల్లంకొండ సత్యనారాయణ, దున్న శ్రీనివాస్ , వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్,నాయకులు పాల్గొన్నారు.

## కొండారెడ్డి ని పరామర్శించిన నాగార్జున రెడ్డి



*మునగాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నరసింహులగూడెం మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పరామర్శించారు.ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిపిఎం పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తున్న కొండారెడ్డికి అండదండలుగా ఉన్న తన తల్లి మరణించడం బాధాకరమని అన్నారు.ఆమె మృతి చెందడం పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. అనసూయమ్మ మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ తరపున సంతాపం,సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్షి ్మ సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమపంగు నరసయ్య శాఖ కార్యదర్శిలు మారం. వెంకటరెడ్డి నందిపాటి. శేఖర్ గ్రామ శాఖ నాయకులు సోమపంగు గురవయ్య జూలకంటి కరుణాకర్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, చిర్ర సాగర్, జూలకంటి కాంతారెడ్డి కాంపాటి వీరబాబు, జూలకంటి విమలమ్మ, సంజీవరెడ్డి,సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు

## అగ్నిమాపక సేవా దినోత్సవం



*మఠంపల్లి . ఏప్రిల్ 14 ప్రభాతవార్త.*

మండల కేంద్రంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమలో సోమవారం జాతీయ అగ్నిమాపక సేవా దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు ఇప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన అగ్ని మాపక సిబ్బందికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ ఎమ్ వి రమణమూర్తి , సేఫ్టీ హెడ్ వేణు రవి అగ్నిమాపక అధికారి కొండలు, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటల రైతులను ఆదుకోవాలి

*నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*



జిల్లాలో, ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులు, పెనుగాలులలో కురిసిన అకాల వర్షం తో కోదాడ డివిజన్లో నడిగూడెం ,మునగాల ,కోదాడ ,మోతే, చిలుకూరు మండలాలలో మామిడి, నిమ్మ ,వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్లాల వద్ద ధాన్యం తడిసిపోయింది, ఈదురు గాలులకు ధాన్యంపై కప్పిన పట్టాలు లేచిపోయి ధాన్యం తడిచిపోయిందని రైతులు తెలిపారు. ఏడాది లో రెండుసార్లు వచ్చిన గాలి దుమారానికి ,వేలాది ఎకరాలలో, కోత దశకు వచ్చిన మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి 50,000 పరిహారం ఇవ్వాలని పండ్ల తోటల రైతులు, పండ్లతోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండలం రామాపురం, తెల్లబల్లి ,రత్నవరం, త్రిపురవరం, శ్రీరంగాపురం, గ్రామాలలో సోమవారం నేలరాలిన మామిడి కాయలను, విరిగిపడ్డ మామిడి చెట్లను,తోటలను పరిశీలించారు. కోదాడ డివిజన్లో 2000 ఎకరాలకు పైగా మామిడి తోటలు ఉన్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి నష్ట పరిహారానికి , సిఫార్సు చేయాలని వీరాంజనేయులు కోరారు.

## అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం



*నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*

నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం పొందారు. ఈ సందర్భంగా గోపయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను గత రెండు సంవత్సరాలనుండి స్వచ్చందంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రను గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ పేరిట అవార్డు తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు హర్షం ప్రకటించారు. గోపిని అభినందించారు.

## అంబేద్కర్ అవమానించి బిజెపి పార్టీ జయంతి చేయడం విడ్డూరం

*బొమ్మలరామారం ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)*

: పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించింది భారతదేశ హోం మినిస్టర్ అమిత్ షా అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ యువ నాయకులు మైలారం ఈశ్వర్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బిజెపి పార్టీ అంబేద్కర్ అవమానించి నేడు జయంతి చేయడం సిగ్గుచేటని అన్నారు రాజ్యాంగ నిర్మాతను నిండు సభలో అవమానించి నేడు జయంతి చేయడం సభ మేన అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక అంబేద్కర్ కు ఆయన ఆశయ సాధనకు కృషి చేసే విధంగా రూపకల్పన చేస్తారని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం బీర్ల వీర అభిమాని చింటూ కొత్తగా ఏర్పాటు చేసిన జ్యూస్ సెంటర్ ను



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్థమడుగు రాజేష్ పైలెట్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం. లంబాడి హక్కుల పోరాట జిల్లా అధ్యక్షులు రాజు నాయక్. మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగారెడ్డి.మర్రి భగవంత రెడ్డి. మోకు మధుసూదన్ రెడ్డి. మర్రి కృష్ణారెడ్డి శ్రీరాముల నాయక్ దేవస్థాన కమిటీ డైరెక్టర్ సాదుల ప్రవీణ్. అందె మహేష్. తదితరులు పాల్గొన్నారు.....

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

*మోత్కూర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి కోరారు. సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించిన అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకొని ఎంపీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీని బతికించిన ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ దక్కిందని ఆయన గుర్తు చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా జానారెడ్డి అడ్డుపడ్డాన్ని సమంజసం కాదని అనే విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బతికించింది కోమటిరెడ్డి బ్రదర్స్ అని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి అండగా కార్యకర్తలకు అండగా నిలిచింది రాజగోపాల్ రెడ్డి అని తెలిపారు. అధిష్టానం ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే జిల్లాలో మరింతగా కాంగ్రెస్ బలపడుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్ ఎండి. సమీర్, మండల ప్రధాన కార్యదర్శి ఋషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, కుర్మిల్ల ప్రమీల, మంగ, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, నాయకులు వీరసామి, కందుకూరి మురళి, మునీర్, కుర్మిళ్ల రాములు, జంగ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్వప్నాలను సాధించేందుకు కలిసి పాటుపడాలి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):*

బాబాసాహెబ్ అంబేద్కర్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సాంఘిక పరమైన, ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికిని విదేశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగాలని అన్నారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తృణప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘం అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్,



బండారు ఆగమయ్య గౌడ్, టంటం లక్ష్మయ్య, పంజాల వెంకటేష్, పంజాల పెంటయ్య గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, దండెం ప్రభాకర్, టంటం జహంగీర్, బెజ్జం శ్రీనివాస్, మొలుగరం పాండు, కట్ట రాజేంద్రప్రసాద్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో...మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లోపార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రచమల్లు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్, నాయకులు కొంతం లింగయ్య గౌడ్, మంచాల రవికుమార్,కొలను దేవేందర్ రెడ్డి, అమరేందర్,సోము రమేష్ కుర్మ, జక్కి నగేష్, మిట్టు, దొరకొండ శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*అడ్డగూడూరు, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):*

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకొని అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాల ఫలితంగానే తను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని అన్నారు. అంబేద్కర్ దేశ పౌరులందరికీ ఓటు హక్కు కల్పించారని పేర్కొన్నారు. అనంతరం గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఇటీవల ఈదురు గాలులకు పాఠశాల ప్రహరిగోడ కూలిపోవడంతో తన నిధుల నుండి రూ.6లక్షల కేటాయించారు. వీలైనంత తొందరగా ప్రహరి గోడ నిర్మాణ పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షుడు జోజి, నాయకులు చిరంజీవి, సత్యనారాయణ, విద్యాసాగర్, సోమయ్య, సైదులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*రామన్నపేట, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)*



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, మాజీ ఎంపీటీసీలు ఎండి రెహాన్, వనం హర్షిని చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు జినకల ప్రభాకర్, ఎండి నాసర్, జిల్లా వెంకటేశం, రామిని రమేష్, మోటె రమేష్, కొమ్ము శేఖర్, బొడ్డు సురేందర్, బొడ్డు శంకర్, మేడి శంకర్, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనుల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఈ సందర్భంగా చారి గుర్తు చేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, కట్కూరి బిక్షపతి, నాకు నీ కంటే సుదర్శన్, కడారి వెంకటేష్ యాదవ్, కోనూరు సుధాకర్, కానుకుర్తి అంజయ్య, రుద్ర గణేష్, గుంటోజ కృష్ణమాచారి, పొట్టపల్లి మురళి, నకిరేకంటి రవి, సంగిశెట్టి వేణుగోపాల్, వంగాల లక్ష్మణ్, మేడి మధు, బొట్టుపల్లి సైదులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి



*భువనగిరి రూరల్ ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):*

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, దేశ ప్రజల కోసం ఆయన సాధించిన ఘనతలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, గాదె నరేందర్ రెడ్డి,అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బగాని వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, అజీముద్దీన్,కస్తూరి పండు, తుమ్మల పాండు, కుశంగల రాజు, బర్రె రమేష్, ఎన్నబోయిన జాంగీర్, తాడూరు బిక్షపతి, వెల్దుర్తి రఘునందన్, సిద్దుల పద్మ, రత్నపురం పద్మ,తదితరులు పాల్గొన్నారు

## మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్



*చండూరు రూరల్,14ఏప్రిల్,ప్రభాతవార్త:*
రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం బిజెపి శ్రేణులు చండూరు మండలం పుల్లెంల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి మోడీ సుపరిపాల అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామిగౌడ్, బూతరాజు శ్రీహరి, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బిజెపి మండల నాయకులు శివర్ల యాదయ్య, చెరుకు లింగయ్య, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, మాదగోని వెంకన్న, ఇరిగి శివ, ఐతగొని శ్రీనివాస్, గుండెబోయిన దిలీప్, పులిజాల రవీందర్, ముక్కాముల సైదులు, నకిరేకంటి రఘుగౌడ్, బోయపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :



చండూరు మున్సిపాలిటీ ఇందిరాగాంధీ చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, మాజీ సర్పంచులు కలిమికొండజనార్ధన్, నల్లగంటి మల్లేశం, నాయకులు కారింగు రామ్మూర్తి, కల్లెట్ల మారయ్య, పున్న ధర్మేందర్, భీమనపల్లి శేఖర్, పన్నాల లింగయ్య, గండూరి జనార్ధన్, మాస కృష్ణ, ఇరిగి యాదయ్య, కడారి ఆంజనేయులు, మల్లేష్, కిరణ్, నాగరాజు, జావిద్, నల్ల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

### గుండ్రపల్లి గ్రామంలో



చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారంఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన భావజాలాన్ని ప్రజల్లో ప్రచారం చేయాల్ని అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్, మార్కెట్ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిరి రాధ, ఎస్సీ సెలత్ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, బుషిపాక శంకర్ పాల్గొన్నారు.

## అంజయ్య మృతి బాధాకరం: ఎమ్మెల్యే బాలునాయక్

*చింతపల్లి,14ఏప్రిల్,ప్రభాతవార్త:*
కొప్పుల అంజయ్య మృతి బాధాకరమని శాసన సభ్యులు బాలునాయక్ అన్నారు. చింతపల్లికి చెందిన కొప్పుల శ్రీను తండ్రి అంజయ్య గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని సోమవారం వారి కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంజయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి వెంట నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



*మర్రిగూడ,14ఏప్రిల్,ప్రభాతవార్త:*
రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాకట్ బిఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం మర్రిగూడ బస్టాప్, యరగండ్లపల్లి, లెంకలపల్లి, ఇందుర్తి, మేటి చందాపురం గ్రామాల్లో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ జడ్పీటిసి మేతరి యాదయ్య, మండల నాయకలు మహేశ్వరం సతీష్, మాల్‌మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్, మాజీ సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య, జంగిలి లక్ష్మిప్రసన్నరవి బాలయ్య, ఎర్పుల శ్రీశైలం, పగడాల లింగయ్య, సత్తిరెడ్డి, రావుల రాములు, చాపల రవి, మేతరి శంకర్, షర్ఫుద్దిన్, గొట్టిముక్కల ప్రకాష్, కురంపల్లి జంగయ్య, జగదీష్, గ్యార యాదయ్య, గ్యార వెంకటేష్, సిలువేరు యాదయ్య, శ్రీనివాస్, మాదగోనిమహేష్‌గౌడ్, సలవోజు భిక్షమాచారి, ఎర్పుల యాదయ్య, ఎర్పుల కృష్ణయ్య, ఎర్పుల వెంకటేష్, ఎర్పుల రమేష్, ఎర్పుల కృష్ణ, ఈసారపు లింగస్వామి, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ,మండల నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో



మర్రిగూడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యం హాజరై డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదేగ్రామంలో జరిగే వెంకటేశ్వర స్వామి జాతరలో పాల్గొని స్వామివారి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘమయ్య, కొన్రెడ్డి గిరి, బుర్ర శేఖర్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, అంజయ్య, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఇస్కిల్ల మహేందర్, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా బాలకిషన్, సహాయ కార్యదర్శి నరసింహ, మాజీ ఉప సర్పంచ్ కొట్టం మల్లేష్, రాజయ్య, వైస్ ఎంపిపి కొట్టం యాదయ్య, శేఖర్, పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

*చింతపల్లి,14ఏప్రిల్,ప్రభాతవార్త:*
చింతపల్లి, వింజమూరు, నసర్లపల్లి, క్రిష్టరాయనిపల్లి, కుర్మేడు, పోలేపల్లి



రాంనగర్, మాల్‌తోపాటు వివిద గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కరన 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జై భీమ్ నినాదాలతో బైక్ ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు, యువత, విద్యార్థులు ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. అంబేద్కర్ అన్నివర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగాన్ని పొందుపరచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల రమేష్, గొడ్డటి రమేష్, నేరటి వెంకటయ్య, బాలగోని వెంకటయ్య, దొంతం రాజేందర్‌రెడ్డి, అయితగొని యాదయ్యాయ, అనిమల్ల భాను, నిమ్మల నరేష్, ఆవుల ప్రభాకర్, ఆవుల లాలయ్య, మాల మహానాడు మండల అధ్యక్షులు గాదరి జంగయ్య, కూన యాదయ్య, కూన శేఖర్, కూన వెంకటయ్య, జక్కుల భాస్కర్, తేరెటిపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




## శివ భక్త మార్కండేయ దేవాలయానికి స్తంభ పూజ

*గట్టుప్పల్,14ఏప్రిల్,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలంలో శివ భక్త మార్కండేయ దేవాలయానికి మాడె పాపయ్యశర్మ ఆధ్వర్యంలో స్తంభ పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవాధ్యక్షులు జెల్ల షణ్ముఖి, అధ్యక్షులు అవారి శ్రీనివాస్, దేవస్థాన నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు ఈడెం శ్రీనివాస్ ,అధ్యక్షులు ఈడెం భాస్కర్, ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకటేశం, జడ్పీటిసి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్దం కావాలి



*గట్టుప్పల్,14ఏప్రిల్,ప్రభాతవార్త:*
అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్దం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలోని రైతువేదికవద్ద అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో నిరుపేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల లబ్దిదారులను అడ్డుకుంటున్నారని ,వారికి ఇండ్ల స్థలాలు దక్కేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ విషయంలో అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైన స్పందించి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించి ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంచండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల భరత్, ధనుంజయ, అంతంపేట నాయకులు తెలుసూరి సైదులు, ఈరటి వెంకటయ్య, మాదగోని కోటమ్మ, తండా సత్తమ్మ, చొప్పరి లక్ష్మమ్మ, సురిగి నర్సమ్మ, మల్లయ్య, దాసరి యాదయ్య, అయితరాజు కృష్ణయ్య, సురిగి శ్రీరాములు, గట్టుప్పల్ పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## గండికోట రాజమణి హరికృష్ణ అడుగులు సొంత గూటివైపు....

*మర్రిగూడ,14ఏప్రిల్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మాజీ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ తన సొంత గూటివైపు అడుగులు వేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. టిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అండదండలతో ఇంచుమించు 45 రోజులు పదవిలో కొనసాగారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ పలు కార్యక్రమాలకు తనను ఆహ్వానంలో అవమానాలు ఎదురవుతున్నాయని, కనీసం కార్యక్రమంలో హాజరు కావడానికి పిలుపు లేకుండా పలుమార్లు అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని మాజీ ఎంపిపి ఆవేధన వ్యక్తం చేశారు. సోమవారం రోజు తుమ్మడపల్లి గ్రామంలో శుభకార్యానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో తమ సొంత గూటికి వెళ్లిపోవడానికి సిద్ధమైనట్లు తెలిసింది. వెంటనే కొంత సమయం కేటాయించాల్సిందిగా మాజీ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ అనుచరులు కోరినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా టిఆర్ఎస్ పార్టీలో కొంతమంది నాయకులకు తిరిగి చేరుచకోవడం ససేమిరా అంతర్గతంగా ఒప్పుకోవడంలేదన్నట్లు సమాచారం.

# భావితరాలకు స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** :భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని, ఆయన రాసిన రాజ్యాంగం భావితరాలకు స్ఫూర్తిదాయకం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తి, వట్టిమర్తి, ఉరుమడ్ల, వనిపాకల, ఎలికట్టె గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆగ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు, అధికారులు, సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పూల మాలలు వేసి అంజలి ఘటించి నివాళులర్పించారు. అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, అన్నింటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ వద్ద ఆసంఘం అధ్యక్షుడు బుస్సు మధుసూధన్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, బీజేపీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహనికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పలువురు మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు అవసరాలను ముందే ఊహించి ప్రపంచానికి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన దార్శనికుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో రాచకొండ కిష్టయ్య, నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బత్తుల నర్సింహ, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, కొయగూర నర్సింహ, రత్నం నర్సింహ, బొడిగె లక్ష్మయ్య, బుస్సు శంకర్, కత్తుల లింగస్వామి, బొడిగె సైదులు, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, నర్సింగ్ వెంకటేశం, బండ అంజయ్య, బుస్సు భిక్షపతి, కత్తుల యాదయ్య, బుస్సు నర్సింహ, మైళ్ల పరమేష్, జిల్లా సత్యం, రాచకొండ శ్రీనివాస్, గరిషె, బత్తుల వెంకటేశం, పాపని వాసుదేవ్, సిందం లింగస్వామి, అన్నెబోయిన రమేష్, రెడపాక సురేశ్, బుస్సు శ్రీకాంత్, నీల నర్సింహ, గోపగోని అంజయ్య, బుస్సు ఊషయ్య, గరిషె లింగస్వామి, గరిషె అరవింద్, బుస్సు ముత్యాలు, బుస్సు మురళీ, రెడపాక రవి, బుస్సు భాస్కర్, గంజి నర్సింహ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్, సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి,



చిత్రపటానికి ఆయా పార్టీల నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి అంజలి ఘటించి మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావుల్లో ఒకరిగా పేరుగాంచారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నరసింహ గౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, కాటం సత్తయ్య, సత్యనారాయణ, రాజు, వెంకటేష్, శ్రీశైలం, మల్లేష్, సుధాకర్ రెడ్డి, అరవింద్, సీపీఎం నాయకులు మల్లం మహేష్, అరూరి శ్రీను, పంది నరేష్, దేశబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో చిట్యాల ఎంపీవో సత్యనారాయణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దోపిడీ, కుల వివక్ష లేని సమసమాజ స్థాపనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌతమ్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు నీలకంఠం లింగస్వామి, ఎదుళ్ళ అజిత్ రెడ్డి, ముద్దసాని వెంకటరమణ రెడ్డి, పొట్లపల్లి స్వామి, ఏర్పుల నర్సింహ, గంట్ల రవీందర్ రెడ్డి, పొట్లపల్లి నర్సింహ, నీలకంఠం నరేష్, చేకూరి గణేష్, సైదులు, జానయ్య, సత్తయ్య, మల్లేష్, మహేష్, రవి, తిరుమలేష్, వెంకన్న, రాకేష్, స్వామి పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని వట్టిమర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి పరమేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి దంపతులు, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ ఆసంఘం నాయకులు, యువకులతో కలిసి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్ అని, ఆయనలోని నాయకత్వ లక్షణాలను నేటి



యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, మేడి శ్రీను, మేడి వీరస్వామి, సిరిపంగి గోపాల్, అంగన్వాడీ టీచర్లు ఇందిర, అరుణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థిక, సామాజిక, విద్యారంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, నాయకులు పల్లపు బుద్ధుడు, పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, శ్రీకాంత్, శ్రీను, రవీందర్ రెడ్డి, ఎల్లయ్య, శ్రీశైలం, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని వనిపాకల గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆపార్టీ మండల అధ్యక్షుడు పీకె వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీజేపీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, బూత్ అధ్యక్షులు మోర ధనుంజయ, మహేష్, ప్రవీణ్, మల్లేష్, కృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఎలికట్టె గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రపంచంలోనే ఉత్తమమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన అంబేద్కర్ గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ ఎల్లయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల యాదయ్య, ఉయ్యాల పెంటయ్య, కొండ శ్రీనివాస్, ఉయ్యాల శివ, నవీన్ కుమార్, గుత్తా సతీష్ రెడ్డి, సంజీవ, అధికారులు పాల్గొన్నారు.




## అందరి వాడు అంబేద్కర్

*కేతపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త ఏప్రిల్ 14*



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలోని బొడ్రాయి సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనమైన నివాళులర్పించిన. మాల మహానాడు కేతపల్లి మండల అధ్యక్షుడు మెరుగుమళ్ళ బిక్షం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహా నీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచాడని ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందనఅని అన్నారు.ఈ కార్యక్రమంలో . తుంగతుర్తి కార్యదర్శి. రాణి .తుంగతుర్తి మాజీ ఎంపీటీసీ .కీర్తి వెంకన్న గౌడ్ .కేతపల్లి మాజీ ఎంపిటిసి మట్టి సాల్మన్. బొప్పని నాగరాజు. కుకుట్ల బాలస్వామి .అంజి గాదరి సతీష్ ఉపేందర్ బిక్షం రాజు గాదరి జంపన్న, బొప్పని కిషోర్ మేకల నరేష్ కోటయ్య మోహన్ నరేష్ గని భాస్కర్ నాగయ్య జార్జి వెంకటేశం అంగన్వాడి టీచర్ పురం కలమ్మ మనమ్మ కౌసల్య నాయకులు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దైద రవీందర్



*నకిరేకల్. ప్రభాతవార్త .ఏప్రిల్ 14*

ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర నిర్వహించిన జయంతి ఉత్సవాలలో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సామాజిక బాధ్యతతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సామాజిక కోణంలో వర్గీకరణ బిల్లుపై బి.వీ. అమలు చేసినందుకు వారికి మరియు సహచర మంత్రులకు, కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలులు తెలియ జేసిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అందరి వాడు అంబేద్కర్"..

**అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్**

**అంబేద్కర్ గురించి మాట్లాడుకోవడం అనేది మన అదృష్టం తో పాటు అది ఆయన గొప్పతనం**

**అంబేద్కర్ జయంతి వేడుకలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఏప్రిల్ 14** సోమవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలో డప్పులు, కోలాటాలు, భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి, ఎస్సీ వర్గీకరణ జీవో ను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిశేకం నిర్వహించి., సాయిబాబా ఆలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహ నీయుల విగ్రహాలకు శంకుస్థాపన చేసి.., బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి., ఎర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడినకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి.. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరం దళిత కుటుంబాల్లో సరికొత్త కాంతులు వెలగడం జరిగింది ..దేశ రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన ప్రతిభాశాలి ...దళిత బహుజనుల వికాసానికి బాటలు వేసిన భారత రాజ్యాంగ రూపకర్తప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ .ఈ కార్యక్రమంలో శాసనమండలి. మాజీ డిప్యూటీ ఛైర్మన్. నీతి విద్యాసాగర్ .బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్. మాజీ ఛైర్మన్ పూ జర్ల శంబయ. టి.పి.సి.సి మే నీ పేస్టు కమిటీ నెంబర్ చామల శ్రీనివాస్. మున్సిపాలిటీ ఛైర్మన్. రజిత .శ్రీనివాస్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి. పి.ఎ.సి.ఎస్ .ఛైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల సైదులు. బహుజన కమ్యూనిస్టు పార్టీ నల్గొండ జిల్లా నాయకులు బుల్లి కొండ లింగయ్య యాదవ్. బహుజన మహాసభ. జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశీరాం ..స్థానిక కౌన్సిలర్లు నియోజకవర్గ పరిధిలోని మండలాల అధ్యక్షులు. మాజీ ప్రజా ప్రతినిధులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నల్గొండ. ప్రభాతవార్త .ఏప్రిల్ 14** సోమవారం రోజుడా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా... నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి . మర్రిగూడ బైపాస్ రోడ్ లో, డీఈఓ ఆఫీస్ వద్ద గల... అంబేద్కర్ విగ్రహాలకు. పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.. డీఈఓ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. పలువురు దళిత నాయకులు అంబేద్కర్ అబిమానులు పాల్గొన్నారుఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు.. అంబేద్కర్ ఆశయ సిద్ధి కోసం ప్రయత్నం చేయాలని.. ప్రపంచంలోనే అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని కెసిఆర్ హైదరాబాదులో ఏర్పాటు చేశారని, నూతనంగా నిర్మించిన సెక్రటేరియట్ కు అంబేద్కర్ పేరు పెట్టారు. దళితుల కోసం అనేక పథకాల ప్రవేశపెట్టి వారి



అభివృద్ధికి దోహదపడ్డారని... ముఖ్యంగా 10 లక్షల రూపాయల దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళిత కుటుంబాలను.. ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించి దళితుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే 1100 మందికి.. నల్గొండ నియోజకవర్గంలో దళిత బందు మంజూరి ప్రొసీడింగ్స్ ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని నిలుపు వేసిందని.. వెంటనే ప్రొసీడింగ్ ఇచ్చిన దళితులందరికీ దళిత బంధు కింద పది లక్షల రూపాయలు... బ్యాంక్ ఖాతాలో.. వెంటనే జమ చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొర్ర సుధాకర్ నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మైనం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, మాజీ కౌన్సిలర్ గుర్రెడ్డి యుగంధర్ రెడ్డి, మాతంగి అమర్ బిపంగి యాదయ్య, కందుల లక్ష్మయ్య,పేర్ల అశోక్, వింజమూరు లక్ష్మణ్, బీపంగి కిరణ్, దొడ్డి రమేష్, సతీష్, నాగయ్య, ఖతర్నాక్, తదితరులు పాల్గొన్నారు...

# కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్

## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

**కట్టంగూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కుల పునాదుల మీద ఒక జాతిని గానీ నీతిని గానీ నిర్మించలేము అంటూ కుల నిర్మూలనకై నడుం కట్టి, నాటి సమాజాన్ని నడిపించిన నిస్వార్థ నాయకుడు అంబేద్కర్ అన్నారు. "నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనం కోసం జీవిస్తే జనం గుండెల్లో జీవిస్తావు" అంటూ జనం



గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నిజమైన జన హృదయ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేడు ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గంలో నడవడమే భారతీయులుగా మనం ఆయనకర్పించే నిజమైన ఘన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం భారీ స్కూటర్ ర్యాలీగా బయలుదేరి అయిటిపాములలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకర బోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వాల్లపు శ్రీనివాస్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మాజీ ఎంపిటిసిలు మాద పద్మా యాదగిరి, అయితగోని ఝాన్సీ నరసింహ గౌడ్, గట్టిగొర్ల సత్తయ్య, మాజీ సర్పంచులు అయితగోని నారాయణ, బెజవాడ సరోజన సైదులు, బూరుగు శీను, గద్దపాటి దానయ్య, పులిగిల్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి ఇద్దయ్య, మిట్టపల్లి శివ, పోగుల చంద్రయ్య గౌడ్, గోశిక అంజన్ కుమార్, మర్రి రాజు, బుచ్చాల వెంకన్నగౌడ్, కొంపెల్లి యాదయ్యగౌడ్, నమ్ముల సత్యనారాయణ, ముక్కాముల శేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు శీను, గంటెకంపు లింగయ్య,కానుగు లింగయ్యగౌడ్, ఐతగోని సైదులు గౌడ్, మేడి విజయ్, మేడి నాగార్జున, మద్దెల గణేశ్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

కట్టంగూర్, ఏప్రిల్ 14, ప్రభాతవాక్తట్టంగూరు మండల సమగ్రాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పల్లె ప్రజా పోరుబాట పాదయాత్రను రెండో రోజు అయిటిపాములలో ప్రారంభించి తొట్లవారిగూడెం, అక్కలాయిగూడెం, రామచంద్ర పల్లె, రసూల్గూడెం, పెద్దోని బావి, బోల్లేపల్లి, మల్లారం, ఇందిరమ్మ కాలేని, సత్యనారాయణపురం గ్రామాల్లో నిర్వహించి రాత్రి మునుకుంట్ల గ్రామంలో బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, ఉట్కూరు శ్రీను అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రయివేటికరణతో ఆధాని, అంబాని వంటి కార్పొరేట్స్ కు కొమ్మకాస్తున్నారన్నారు. దేశం లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని, నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం 2కోట్ల ఉద్యగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి రాగానే హామీ గాలికొదిలేసిందని విమర్శించారు. ఒక పక్కరైతులకు మద్దతు ధర ఇవ్వకుండా నల్ల చట్టాలు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థని విచ్ఛిన్నం చేస్తుందని, రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతు బంధు,రైతు రుణమాఫీలకు కోర్రిలు పెట్టింది ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అందరికి ఇండ్లు,రేషన్ కార్డులు, ఫింఛన్లు, మహాలక్ష్మి ్మ, రాజీవ్ యువ వికాసం వంటి తదితర పథకాలు పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలో సాగు, త్రాగునీటిని గొలుసు కట్టు చెర్వుల ద్వారా నింపాలని మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలకు రోడ్లు నిర్మించాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుమల రామస్వామి, మురారి మోహన్, జాల రమేష్, గర్ధ సతీష్, ఊట్కూరు సుజాత, గడగోజు రవీంద్రాచారి, జాలా అంజనేయులు, చిలుకూరు సైదులు, లక్ష్మయ్య, మూసుకు రవీందర్, పార్టీ జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, మండల కమిటీ సభ్యులు ఇటుకల సురేందర్, గుడుగుంట్ల రామకృష్ణ, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, సోషల్ మీడియా ఇంచార్జి ఆదిమల్ల సుధీర్, గ్రామ శాఖ కార్యదర్శి పన్నాల పాపులు, చిన్నవేంకులు, సర్వయ్య, ఉంద్రాతి లింగయ్య, ముక్కాములా లింగయ్య,తెలు రవి అల్లి గణేష్,శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ





## భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

*నల్గొండ .ప్రభాతవార్త .ఏప్రిల్ 14*



జాతి నిర్మాణం,దేశ ప్రగతి లో డా. బిఆర్ అంబేద్కర్ సేవలు నిరుపమానమని , ఆయన స్ఫూర్తితో ప్రతి పౌరుడు తమ తమ బాధ్యతలను నెరవేర్చాలని భారత ఆహార సంస్థ సీనియర్ మేనేజర్ ఆదిమళ్ళ శంకర్ అన్నారు. సోమవారం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రత్న డా. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, డా . అంబేద్కర్ కృషి ఫలితంగానే ఈనాడు అణగారిన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందు తున్నాయని అన్నారు. అనంతరం నిర్వాహకులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ , భారత ప్రభుత్వం రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిందని అన్నారు. అదే విధంగా , పేదలకు సామాజిక న్యాయం కల్పించే లక్ష ్యంతో వారికి ఆహార భద్రత కై కరోనా సమయంలో ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం రూపొందించబడ్డదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు కే ఎన్ కే ప్రసాద్,కె కె షా, ఉద్యోగులు గోపయ్య, కరుణాకర్ , అనిల్, మధు మరియు విశ్రాంత ఉద్యోగులు భిక్షపతి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించిన చైర్మన్ బ్రహ్మదేవర పద్మ

*నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 14*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ సహస్ర దుర్గా మన అమ్మ మనసారే మనసారా కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 8:30 కనకదుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ ఇంటి నుండి వాసవి మాత టెంపుల్ అమ్మ వారికి కనకదుర్గ గుడి కమిటీ సభ్యులందరూ కూడా ఒడిబియ్యం సమర్పించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ అర్చనలు మొదలగును జరిగినది ఈ కార్యక్రమంలో కనకదుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ , అధ్యక్షురాలు. రావిరాల కవిత, కార్యదర్శి. చల్లరమా, కోశాధికారి మూడుదుడ్ల వెంకటలక్షి ్మ, బ్రహ్మదేవర హర్షిని, గర్రె ఝాన్సీ, బొబ్బిలి సరిత, మిరియాల ప్రభ, మిరియాల రజిత, కొండ సుజాత, అలువాల ధనమ్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాల వితరణ అర్చనలు మొదలగు జరిగినవి

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని బోయగుబ్బ, పిట్టంపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు బాలింతలకు మొదటి 1000 రోజుల సంరక్షణ, తల్లిపాల ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలకు గర్భిణీలకు ఇచ్చే పోషకాహారంతో పాటు తృణ పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కూరగాయలు, పప్పు దినుసులు, మొలకెత్తిన విత్తనాలు, పాలు, పండ్లు మొదలైన పోషక పదార్థాలను ప్రదర్శించి.. వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి, అంగన్వాడి టీచర్లు నీల సైదమ్మ, ఆర్. సైదమ్మ, జె. నవనీత, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, ఆశాకార్యకర్తలు బత్తుల ఆమని, ఏ. స్రవంతి, సంఘబంధం అధ్యక్షురాలు సింగిరెడ్డి శోభ, ఆయమ్మ గంగాదేవి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

<u>కోదాడ ,ఏప్రిల్ 14 ,ప్రభాతవార్త:</u>

దేశంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలో మతోన్మాద శక్తులు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని, ఆ. శ క్తులను నిలువరించేందుకు అప్రమత్తంగా ఉండాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.సోమవారం స్థానికశా ఎమ్మెస్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి. ఉస్మానియా చేగువేరా జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమానత్వం సౌభ్రాతృత్వం లౌకిక తత్వంతో



పాటు కులరహిత సమాజం కోసం కృషిచేసిన బిఆర్ అంబేద్కర్ ఆకాంక్షలకు అనుగుణంగా జార్జి రెడ్డి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించారని పేర్కొన్నారు.జీనా హై తో మర్నాసికో.. కదం కదం పర్ లడనాసికో అనే నినాదంతో ఉస్మానియా యూనివర్సిటీ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను చైతన్యపరిచిన మేధావి జార్జి రెడ్డి అని కొనియాడారు.. కేంద్ర ప్రభుత్వం ఫాసిజము, మతోన్మాదంతో దేశాన్ని కాషాయీకరణ , కార్పోరేట్కరణ చేసేందుకు ప్రణాళికలు రచిస్తుందని ,అందుకు వ్యతిరేకంగా యువత ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో ప్రజా చైతన్య వేదిక బాధ్యులుపందిరి నాగిరెడ్డి, స్వామి, బడుగుల సైదులు, మస్తాన్ ,రామ నరసయ్య ,భిక్షం, హరికిషన్ రావు, రాఘవరెడ్డి, అప్పి రెడ్డి, రాధాకృష్ణ ,రవి కిరణ్, నరసింహారావు, దుర్గాప్రసాద్, చంద్రబాబు ,బాలు నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల తిరుగుబాటు తప్పదు

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

<u>హుజూర్ నగర్ (గరిడేపల్లి) ,ప్రభాతవార్త</u>

కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర పాలనలో అమలుచేయలేని హామీలతో వైఫల్యం చెందిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజల తిరుగుబాటు తప్పదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరగనున్న బీఆర్ఎస్‌రజతోత్సవ సభ నియోజ కవ ర్గస్థాయి సన్నాహక సమావేశం ను నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసిం హారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని లక్ష్మీ ృనరసింహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సభకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి ముఖ్య అతిధిగా జగదీష్ రెడ్డి హాజరైయ్యారు. మొదట అంబేద్కర్ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం జగదీష్ రెడ్డిమాట్లాడుతూ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రం లోని అన్నీ వర్గాల ప్రజల ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు . రాష్ట్రంలో రేవంత్ ,జిల్లాలో మంత్రుల పాలనతో విసిగిన ప్రజలే వారిని అదికారం లోంచి దింపాలని కోరుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ,జిల్లా మంత్రులు రైతులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు . ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ధాన్యం కొనుగోలు



సమయంలో రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు కోతలతో పాటు కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో 500 మంది అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు, బోనస్ ఇస్తామని చెప్పి క్వింటాలకు రూ 2200 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు . ఇచ్చిన హామీలు అమలు చేయక పోగా బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన పధకాలకు కత్తెర పెడుతున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజల్లో తిరగలేక హెలికాప్టర్ లలో తిరుగుతూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. రైతుబంధు ,,రైతు బీమా ,రుణమాఫీ ,ఆసరా పింఛన్లు పెంచతామనే మాయమాటలకు మోసపోయిన ప్రజలు గోసపడుతున్నారన్నారు .కేసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేశారని, దేశంలో ఏ సీఎం చేయనంతగా నీటి పారుదల రంగాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. స్థానిక నీటి శాఖ మంత్రి జిల్లాలో నీరు లేక చేతికొచ్చిన పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలవు తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆది నల్లగొండ తోనే ఆరంభం అవుతుందని జోస్యం చెప్పారు . రజితోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరారు . వారికి మాజీ మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి చేరారు .ఈ సమావేశంలో హుజూర్ నగర్ మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి ,బెల్లంకొండ అమర్ ,జక్కుల నాగేశ్వరరావు ,అరిబండి సురేష్ ,కడియం వెంకటరెడ్డి, వీరం రెడ్డి శంబిరెడ్డి, కృష్ణా నాయక్, దొండపాటి అప్పి రెడ్డి తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

<u>మోటకొండూర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త</u>

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు సోమవారం మండల పరిధిలోని తెర్యాల గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు వరి ధాన్యం రాలిపోయిన రైతుల పంట పొలాలను పండ్ల తోటలను పరిశీలించారు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో మాట్లాడినట్లు తెలిపారు వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి రాజకీయాలకు అతీతంగా నష్టపోయిన ప్రతి రైతును సర్వే చేసి ఉన్నతాధికారులకు రిపోర్ట్ ఇవ్వాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, ఆత్మకూరు ఎం పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోంతం మోహన్ రెడ్డి,ఎ ఓ



రమాదేవి, ఎ ఈ ఓ సంధ్య, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, తెర్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టు పద్మారెడ్డి,సామ భూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వాటికి విమల,ఇరుకుల సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పెంపు

<u>నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:</u>

రాజీవ్ యువ వికాస పథకం కింద రాయితీ కి రుణాలు పొందేందుకు యువత దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈనెల 24 వరకు పెంచుతూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. 4 లక్షల వరకు సబ్సిడీపై రుణాలు పొందవచ్చు. ఈనెల 14 తుది గడువుగా పేర్కొన్నారు. ఎంతోమంది యువకులు దరఖాస్తులు చేసుకోకపోవడంతో వివిధ పార్టీల నాయకులు, యువకులు గడువు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రభుత్వము దరఖాస్తులు చేసుకునేందుకు గడువును ఈ నెల 24 వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



<u>తుర్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాత వార్త</u>

త్తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, ఎస్సై తక్యుద్దీన్, సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య ,ఎమ్మార్పీఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. కొండాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, వాసాలమర్రి మాదాపూర్ గ్రామాల్లో గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం లో, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం



<u>కోదాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:</u>

మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం పుణ్యకార్యమని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరిశ్రీధర్ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ లు పేర్కొన్నారు. సోమవారం ఉమా శ్రీధర్ ల 30వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మండుటెండలో వెళ్లే బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు. వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమం పుణ్యకార్యమని అభినందించారు. ఈ కార్యక్రమం లో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు యాదా సుధాకర్,పత్తి నరేందర్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు పందిరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పాండు , డోనర్ సభ్యులు దోగుపర్తి హైమ శ్రీనివాస్, గుడుగుంట్ల సాయి, కాళంగి వెంకటేశ్వర్లు, మహంకాళి సత్యనారాయణ, హుస్సేనేరావు, బండారు శ్రీనివాసరావు, బేలిదే భరత్ , ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఒరుగంటి స్వాతి, చిల్లంచర్ల లక్ష్మి ృ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

<u>హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్14,ప్రభాతవార్త:</u>



అమరవరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ని ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం అనే కలను నిజం చేసారన్నారు . ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించి భారతావనికి దిక్సూచిలా దారి చూపిన గొప్ప రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ అని కొనియాడారు.నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో. షేక్ సైదా, వెంకన్న,మట్టయ్య,నవీన్,రమేష్, వెంకన్న,గోపి, పున్నయ్య, శ్రీకాంత్, బిక్షం,నవీన్,సీతయ్య,నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

**బీజేపీ అధ్యక్షులు జాన్ రెడ్డి**

మాడుగులపల్లి, ఏప్రిల్ 14(ప్రభాత వార్త.



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద, బిజెపి మండల ఎస్సీ మోర్చ దాసరి నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందరి వాడు అని, భారత ప్రజల కోసం, వెనుకబాటుకు గురైన వారికోసం, అందరు చదువు కోవాలనే ఆశయం కోసం, అందరికి ఆర్థిక సమానత్వం రావాలనే ఆకాంక్ష కోసం పేదలకు కొంత రిజర్వేషన్ ల ద్వారా ఆర్థిక సమానత్వం వచ్చేందుకు కృషి చేసిన గొప్ప మహనుభావుడు బి ఆర్ అంబేద్కర్ అని మాట్లాడారు. కార్యక్రమం లో, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నరసింహ, మండల నాయకులు రాచకొండ దశరథ, గుడుగుంట్ల శ్రీనివాస్, వేముల లక్ష్మణ్, దార మల్ల నాగరాజు, బోలగాని ప్రభాకర్ గౌడ్, బాల్నే కృష్ణారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, రాజవరపు గురుస్వామి తదితరులున్నారు.

# ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు

మాడుగులపల్లి, ఏప్రిల్ 14(ప్రభాత వార్త



ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు, గొప్ప మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత దేశ మొదటి న్యాయ శాఖ మంత్రి, భారత రత్న, డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు చిట్యాల సురేందర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత దేశం లో, పౌరులకు, మహిళలకు, ఓటుహక్కును కల్పించిన మహనీయుడు అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహనీయుడు, అంటరాని తనం, కుల నిర్మూలన కొరకు ఎంతగానో కృషి చేసిన గొప్ప మహనీయుడు, ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు బహిష్కృత్ భారత్, మూక్ నాయక్ అను పత్రికల ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు కృషి చేసిన గొప్ప మేధావి, నాయకుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని మాట్లాడారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం జె ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు దర్శనం రాంబాబు, టీ యు డబ్లు జె మండల అధ్యక్షులు షేక్ రసూల్, విలేకరులు రాజు, శ్రీను నాగరాజు, రవి, సైదులు, శ్రవణ్, భారత్, సైదులు, కిరణ్ మొదలగు వారున్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ ఐ క్రిష్ణ

మ్యాడుగులపల్లి, ఏప్రిల్ 14(ప్రభాత వార్త

మండలం లోని, చిరుమర్తి గ్రామంలో వేసవిలో గ్రామస్థులకు, బాటసారులకు దాహం తీర్చాలనే సదుద్దేశం తో గ్రామానికి చెందిన అమ్మ నాన్న స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చింత పల్లి కరుణాకర్ ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఎస్ ఐ కృష్ణయ్య పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, నాంపల్లి శ్రీశైలం, పేరం వెంకటయ్య ఉన్నారు.



# భీమ్ సోల్జర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మాడుగులపల్లి, ఏప్రిల్ 14(ప్రభాత వార్త



మండలంలోని తోపుచర్ల గ్రామంలో అంబేద్కర్ 134 జయంతి వేడుకలను భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి హాజరైనారు, ప్రతి ఏటా నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ చరిత్ర, అతని గొప్పతనం, అతని త్యాగం దేశ ప్రజలకు ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలను ప్రజల కు అందించుటలో అయన చేసిన కృషిని ప్రజలకు, మరింత చేరువ చేసేందుకు భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సేవలకు మరింత విస్తృతం చేసేందుకు, గాను కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు పదివేల రూపాయలను అందచేశారు. కార్యక్రమం లో భీమ్ సోల్జర్స్ సభ్యులు వల్లపు దాసు ప్రణవ్, సతీష్, వెంకన్న, అంబేద్కర్ అభిమానులు మొదలగువారు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫొటోగ్రాఫర్ గా నంది అవార్డు అందుకున్న శ్రీనివాస్

మాడుగులపల్లి, ఏప్రిల్ 14(ప్రభాత వార్త



తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రఫీ పురస్కారాన్ని మండలం లోని కుక్కడం గ్రామానికి చెందిన బొంగరాల శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఫోటోగ్రాఫి విభాగం లో నంది పురస్కారాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎవరైనా వారు వారి రంగాలలో పట్టుదలతో, నిరంతరం, శ్రద్ధాశక్తులతో చేసే పనులతో మంచి గుర్తింపు వస్తుందనడానికి నాకు దక్కిన ఈ గౌరవమే కారణం అని మాట్లాడారు. కార్యక్రమం లో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు పద్మిని దేవి, రామకృష్ణ గౌడ్ తదితరులున్నారు.

# భూభారతితో భూ సమస్యల పరిష్కారం

**జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి**

మిర్యాలగూడ ఫిబ్రవరి 14 ప్రభాతవార



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో రైతులకు మేలు జరగనుందని... భూ సమస్యలు పరిష్కరించబడతాయని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో భూభారతి ఇనాగరేషన్ ప్రక్రియను వీడియో కాన్ఫరెన్స్ లో వీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి రైతుల సమస్యలను పరిష్కరించకపోగా కొత్త చిక్కులు తెచ్చిపెట్టిందన్నారు. భూభారతి చట్టం రూపకల్పన... అమలు చేయనున్న విధానం రైతులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ధీరావతి సైదా నాయక్ . హార్టికల్చర్ ఆఫీసర్ నసీమ, ఏఈఓ రమేష్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, చిలుకూరి బాలకృష్ణ, సోమగాని శ్రీనివాస్ , శరత్ పాతూరి, పర్వేజ్ ఉన్నారు.

## మిర్యాలగూడ వార్త

# ఆగని రేషన్ బియ్యం దందా

మాడుగులపల్లి, ఏప్రిల్ 14(ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం కు బదులు సన్న బియ్యం పంపిని చేస్తున్నప్పటికి, బియ్యం దందా కొనసాగించే వారిలో ఎలాంటి మార్పు రాకపోగా, అక్రమ బియ్యం వ్యాపారులకు మండలం లోని, కొందరు ప్రజా ప్రతినిధుల, అధికారుల అండ దండలు ఉండడం వలననే వారు యదేచ్ఛగా దందా కొనసాగిస్తున్నట్లు గ్రామం లో గుస గుసలు వినిపిస్తున్నప్పటికి, సోమవారం నాడు మండలం లోని గజలాపురం గ్రామానికి చెందిన బిక్షం అనే వ్యక్తి ఇంట్లో ఏడున్నర క్వింటాళ్ల ప్రజా పంపిణీ (పి డి ఎస్ ) బియ్యాన్ని, మిర్యాలగూడ కు చెందిన ధనావత్ శ్రీను నాయక్ తండ్రి బద్రు నాయక్, కురియ తండా గ్రామానికి చెందిన వ్యక్తి బియ్యాన్ని కొనుగోలు చేసి ఉంచినట్లు, అట్టి బియ్యాన్ని ఎ ఎస్ ఐ జాఫర్ సమక్షంలో మాడుగులపల్లి స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఇంకా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

# అటవీ ప్రాంతంలో మంటలు

మిర్యాలగూడ. ఏప్రిల్ 14 (ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గం లోని ఆడవిదేవులపల్లి మండల కేంద్రం నుంచి సత్రశాలకు వెళ్లే రోడ్డు పక్కన అడవిలో సోమవారం మంటలు చెలరేగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓ రైతు తన భూమిలో చెత్తను తగలబెట్టే క్రమంలో మంటలు అడవికి వ్యాపించినట్లు పేర్కొన్నారు . సత్రశాలకు వెళ్లే దారిలో 435 సర్వే నెంబర్ లో సుమారు 30 ఎకరాలకు పైగా అటవీ భూముల్లోకి మంటలు విస్తరించాయి. పచ్చని వృక్షాలు ముళ్ళ పొదలు చిన్నచిన్న వన్యప్రాణులు అగ్నికి ఆహుతయ్యాయి. హుటాహుటిన రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తెచ్చారు. ఫైర్ శాఖ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెద్ద అగ్ని ప్రమాదం తప్పినట్లు తెలిపారు.

# డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

వేములపల్లి, ఏప్రిల్ 14(ప్రభాత వార్త:

భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను, మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పూటల అనిల్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఊరు ఊరంతా ఏకమై కోలాట ప్రదర్శనలతో డీజే పాటలతో సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై డి. వెంకటేశ్వర్లు ఏఈఓ నితిన్ నాయక్, బిఎస్పీ నాయకులు పుట్టల దినేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్టల కురువయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, బొంగర్ల వినోద్, పుట్టల పెద్ద వెంకన్న, మాజీ సర్పంచ్ లు చిర్ర మల్లయ్య ,జడ రాములు పుట్టల శ్రీనివాస్ అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు పుట్టల గిరి పగడాల నాగయ్య చంటి, పుట్టల రేవంత్, అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అందరికీ ఆదర్శం అంబేద్కర్

## నలమాద ఉత్తమ్ పద్మావతి

*గరిడేపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శమని శాసనసభ్యులు నలమాల ఉత్తమ్ పద్మావతి అన్నారు. రాయినిగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలను సోమవారం ఆమె ఆవిష్కరించారు. పొనుగోడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అందరికీ సమానంగా ఉండే విధంగా చట్టాలను రూపొందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల కడుపు నింపే ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు మమ్మల్ని ఆదరించడం ద్వారా రెండుసార్లు మంత్రి పదవులు పొంది సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని వారి రుణం తీసుకునేందుకే నిరంతరం నియోజకవర్గం ప్రజలందరికీ కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారందరూ కట్టుకోవాలని అందరికీ నిధులు వస్తాయని ఆమె తెలిపారు. ఇప్పటివరకు లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ వరకు కట్టుకున్న ఇండ్లకు లక్ష రూపాయలు వరకు నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ఉత్తంకుమార్ రెడ్డికి రాష్ట్రంలోని ప్రధాన శాఖలను పొందే అవకాశం ఈ నియోజకవర్గ ప్రజలు ఇచ్చారని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, కోదాడ నియోజకవర్గం నవోదయ పాఠశాల మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల పట్ల రాజీ పడేది లేదని ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తమ పని చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక నాయకులు దృష్టికి తీసుకువచ్చి తమ వద్దకు వస్తే ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పొనుగోడులో



ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సామల శివారెడ్డి, అల్లం ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి, గుండు రామాజీ గౌడ్, కటకం రమేష్, కడప దేవాదానం, గుర్రం జయమ్మ, చామకూరి రజిత, బచ్చలకూరి కృష్ణ, షేక్ చాంద్ మియా, బల్దూరి సందీప్, పరమేష్, మద్దిమడుగు సైదులు, కటకం గోపయ్య, మీసాల యోహాన్, నేలపట్ల వెంకటేశ్వర్లు, అమరారపు కరుణాకర్, కడప పెంటయ్య, అమరారపు బాబు, ఇరుగు ప్రశాంతి, నందిపాటి నరేష్, చిటికెల కిరణ్, లంకపల్లి రమేష్, ఒగ్గు మహేష్, కదురు, మహేష్, సునీత, లక్ష్మి ్మ, ధనలక్షి ్మ తో పాటు అంబేద్కర్ కమిటీ సభ్యులు నాయకులు

# ఘనంగా అంబేద్కర్ జయంతి

*నేరేడుచర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నేరేడుచర్ల పట్టణము, మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు, స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ , బిఆర్ఎస్ పార్టీ, బిజెపి,ప్రజా సంఘాలు, జనసేన పార్టీ, టీఎస్ యుటిఎఫ్, లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో వేరువేరుగాఅంబేద్కర్ విగ్రహాలకు ,చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, ఎస్ ఐ రవీందర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బచ్చలకూరి ప్రకాష్, చందమల్ల జయ బాబు, మాజీ జెడ్ పి టి సి రాపోలు నరసయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జిసరికొప్పుల నాగేశ్వరరావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకుడు వాసపల్లయ్య, టీఎస్ యుటిఎఫ్ నేరేడుచర్ల పాలకీడు మండల అధ్యక్షులు ఎన్ సాంబయ్య, ఆర్ సీనయ్య, రణ పంగ నాగయ్య, ఆకారం





వెంకటేశ్వర్లు, చిత్తలూరి పెద్ద సైదులు, తాళ్ల నరేందర్ రెడ్డి, రాపోలు మహేష్, పాండు నాయక్, గంట సైదులు, వీరబాబు, కొప్పుల శీను, చింతలచెరువు సైదులు, రాపోలు నవీన్, మరి నాగేశ్వరరావు, చిలకరాజు శీను, వాస కరుణాకర్, వడ్ల మూడి ఉపేందర్, జిలకర రామస్వామి, అంబటి బిక్షం, మచ్చ శ్రీనివాస్, వింజమూరు పున్నయ్య, ఇస్తియాక్, వీరమాచినేని కృష్ణయ్య, అరుణ్ కుమార్, కొదమగుండ్ల నాగరాజు, ఉదయ్, నందమూరి వెంకన్న, చల్లా వెంకటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, యాదగిరి, గురువయ్య, జైహింద్, అక్కయ్య బాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*మిర్యాలగూడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

దామరచర్ల మండలం వాడపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 పదవ తరగతి విద్యనభ్యసించినపూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులుమాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో తమకంటూ ఒక గుర్తింపును తీసుకొచ్చిన దేవాలయంలాంటిపాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

పాఠశాలలో చదువుకొని 33 ఏళ్ల తర్వాత వారంతా ఒక్కటిగాసమ్మేళం జరుపుకోవడం ఎంతో మందికి స్నేహపూర్వక భావాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నూకపంగ కాశయ్య, రాజ్యలక్ష్మి, జహంగీర్, జె.కాశయ్య,వెంకటేష్, రశీద్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.

*ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు సోమవారం ఆలేరు మండలం శారజీపేట, టంగుటూరు, గ్రామాల్లో అకాల వర్షం వల్ల నష్టపోయిన వరి పంటలు మామిడి తోటలు సపోటా తోటలను కూలిన ఇండ్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతు కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అన్నారు ఇట్టి విషయమై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు ఫోన్ చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు ప్రతి రైతు నష్టపోయిన పంటను తోటలను అధికారులు అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజి ఎంపీపీ గంధ మల్ల అశోక్, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్,తుంగ కుమార్, కుళ్ళ నర్సింహులు, పిక్క శ్రీనివాస్, గాజుల దశరథ, వెంకటేష్, పర్రె రమేష్, కర్రే అజయ్, గందమాల నవీన్, సుంకరి విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## రక్తదాన శిబిరం ,వైద్య శిబిరం

*నేరేడుచర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కల్లూరులో అ రక్తదాన శిబిరం, నేరేడుచర్లలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, కల్లూరులో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సంకల్ప ఆర్గనైజేషన్ సహకారంతో తలేసేమియా సోకిన చిన్న పిల్లలకు రక్తదానం కోసం మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు, రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లను అందజేశారు, నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బిపి, మధుమేహం, బరువు శిబిరంలో ఉచిత పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామ స్వామి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, మాజీ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు శీను, చిత్రం విశ్వనాథం, వెంకట్ రెడ్డి, బసవ కోటేశ్వరరావు పాల్గొన్నారు

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*నేరేడుచర్ల ప్రభాతవార్త*



ఇటీవల ప్రమాద శాత్తు మరణించిన స్నేహితుని కుటుంబానికి పదవ తరగతి లో విద్యనభ్యసించిన అప్పటి సహచర విద్యార్థులు ఆయన కుటుంబానికి బాసటగా నిలిచారు. మండలంలోనీ చిల్లేపల్లికి చెందిన వట్టే నాగ రాజు గత పది రోజుల క్రితం మృతి చెందాడు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన 2004 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన సహచరులు అంతా కలిసి 24 వేల రూపాయలను సేకరించి సోమవారం ఆయన నివాసంలోకుటుంబ సభ్యులకు అందజేశారు, పిల్లల చదువుకు కూడా సహకార అందిస్తామని నాగరాజు లేకున్న ఆయన తోపాటు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు అంతా కలిసి ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించిన భరోసా కల్పించడంపట్ల పలువురు అభినం దించారు. ఈ కార్యక్రమంలో రావుల రాజు మాతంగి రామకృష్ణ మాతంగి సైదులు కొత్తపల్లి సైదులు ఇరుగు నాగరాజు వట్టే గంగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*మఠంపల్లి. ఏప్రిల్ 14 ప్రభాతవార్త.*



స్వతంత్ర భారతావని సామాజిక స్వరూపాన్ని అవగతం చేసుకొని భావి భారతం ఎలా ఉండాలో రాజ్యాంగ రచన ద్వారా ముందే నిర్దేశించిన దార్శనికుడు ముందు తరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత నాయకుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. హనుమంతుల గూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు మఠంపల్లి ఎస్సై పి బాబు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రక్తదాన శిబిరం మరొకరికి ప్రాణదానమని శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు యాతవాకిళ్ళలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పెదవేడు రఘునాధపాలెం చౌటపల్లి బకమంతుల గూడెం గుండ్లపల్లి గ్రామాలతో పాటు మఠంపల్లి ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమాలలో బచ్చలకూరి బాబు దైద రాయలు నరసయ్య కొత్తపల్లి శౌరి ఏసమల్ల రాములు లింగయ్య ప్రసాద్ బాబు కృపానందం రవి రామారావు కిరణ్ హనుమంతు వెంకట్ రామ్ నాయక్ గోపయ్య ప్రభాకర్ గోపి నరసింహ రవి బారెడ్డి నరసింహారెడ్డి ఆదినా రాయణ రెడ్డి వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు .



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సోమవారం అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. అధికారికంగా గ్రామ పంచాయతీల వద్ద ప్రభుత్వ కార్యాలయాలలో కార్యక్రమాన్ని చేపట్టగా పలు స్వచ్ఛంద సంస్థలు, పార్టీల నాయకులు, సంఘాల వారు, యువకులు అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుండాలని కోరారు. రాజపేటలో అధ్యక్షుడు కూతురు లింగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. బేగంపేటలో భారతీయ జనతా పార్టీ బేగంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించగా ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్ గౌడ్, కొత్తపల్లి ప్రసాద్, ఒరిగంటి నాగరాజు, నమిలే బాలు గౌడ్, సందీప్ గౌడ్, జెల్ల కర్ణాకర్



గౌడ్ పాల్గొన్నారు. రఘునాథపురం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి.. సందర్భంగా పులమలవేసి నివాళిలు ఆర్పించిన గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ మాట్లాడారు... గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ నేత, తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, తాజా మాజీ యం.పి.టి.సి.బుడిగే రేణుక పెంటయ్యగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి బల్ల యదేష్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బల్ల మహేష్, గ్రామశాఖ అధ్యక్షుడు కటకం ప్రశాంత్, బింగి నరేందర్,బింగి గణేష్, బల్ల మురళీ, ఏంగల్దస్ వెంకటేష్, కటకం శివ, డొంకెన భాస్కర్,చల్లూరు చిన్న పోచయ్య, కలకుంట్ల సంపత్, కలకుంట్ల భాస్కర్, రచ్చ నర్సింలు, రచ్చ గణేష్, కొకట్ల యాదగిరి నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ అనుబంధ సంఘాలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రాజపేటలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు కూతురు లింగం ,సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ , మాజీ ఎంపీటీసీ ఎర్ర గోకుల కృష్ణ, ఉపాధ్యక్షుడు కొత్త కనకయ్య మాజీ అధ్యక్షులు చింతల కోటయ్య, దేవదాసు ,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి చిగుళ్ల లింగం ,బిజెపి మండల అధ్యక్షుడు మేకల రమేష్, బిజెపి నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు ,మాల నాయకుడు గుర్రం పాండు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాజపేటలో జై భీమ్ జై సమ్మిదాన్

*రాజపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సోమవారం జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని రాజపేట టౌన్ అధ్యక్షుడు ఐరన్ నవీన్ కుమార్ అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నమిలే కేదార్ గౌడ్, అంకతి రమేష్, గోలన స్వామి, పొట్ట బత్తిని వెంకటేశం, పెద్దోళ్ల ప్రభాకర్, సగ్గు లక్ష్మణ్,యువ నాయకుడు శ్రీరాముల ప్రశాంత్, కొత్త కనకయ్య,గోలన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శన జరిపారు.

# రైతన్నలకు పంట నష్టపరిహారం అందించాలి

*.ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

అకాల వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంట కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు నలభై వేల రూపాయలు రైతన్నలకు అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టంగుటూరు శారాజిపేట గ్రామాలలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంట పొలాలను , కూలిన ఇండ్లను సోమవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎన్నికల ముందు రైతన్నలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతన్నలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంట నష్టపోయిన రైతన్నలకు నష్ట పరిహారం అందుతుండే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయడం లేదని దీంతో నష్టపోయిన రైతన్నలు పంటకు బీమా లేక నష్టపోయి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయకుంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేసి అసెంబ్లీని ముట్టడిస్తామని స్థానిక ఎమ్మెల్యే,మంత్రులను గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని టంగుటూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఆర్ కృష్ణ , జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి బిజెపి పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నందగంగేష్ జిల్లా కౌన్సిల్ నెంబర్ భోగ శ్రీనివాస్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషన్ ఆవు నూరి సాయినాథ్ బైరి మహేంద్రగౌడ్ శేషత్వం అమరేందర్ గజరాజుల శంకర్ నాయకులు జూకంటి రవి పిన్నింటి భాస్కర్ రెడ్డికట్ట అమరేందర్ రెడ్డి పిన్నింటి రవి, కృష్ణమూర్తి చింతకింది అనిల్ ఎలగందుల నాగరాజు, మారుజోడు రమేష్ జూకంటి స్వామి, భాస్కర్ రెడ్డి, రాజు, గిరిబోయిన పరశురాములు , చౌడబోయిన భాను శివ భాస్కర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నెలవు రాజపేట

*రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని సకల దేవతా నిలయమైన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం హరే రామ నామ జప యజ్ఞ భజన కార్యక్రమం జరిగింది. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. హరే రామ నామ జపంతో ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతూ నెలవుగా మారింది.

## రాష్ట్ర సదస్సును జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ



*రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవా ర్త*

ఈనెల 24న ఆలేరులోని వైయస్సార్ గార్డెన్లో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని పాల రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహులు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి కోరారు సోమవారం రాజాపేట రఘునాథపురం బొందుగుల లో పాల రైతులతో కలిసి కరపత్రం విడుదల చేసి రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో దక్షి ణాదిమంది కుటుంబాలు పాల ఉత్పత్తిలో పాల్గొంటున్నాయని అన్నారు వ్యవసాయం తర్వాత రెండవ ప్రధాన ఆధారంగా పాల ఉత్పత్తి ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పాడి రైతులకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని అన్నారు రైతులకు ఇవ్వవలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. లీటరుకు ఐదు రూపాయలు ప్రోత్సాహక మును వెంటనే రైతులకు ఖాతాలో ఇవ్వాలని అన్నారు. అనేక రైతు సమస్యల పైన ఈనెల 24న ఆలేరులో జరిగే సదస్సులో చర్చించి కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాజాపేట సొసైటీ చైర్మన సందిల భాస్కర్, రమేష్, పల్లె సంతోష్, పాల సంఘం సొసైటీ చైర్మన్లు పాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ మళ్లీ సీఎం అయితేనే.. అగ్ర స్థానంలో తెలంగాణ

*ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

కైసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని డీసీసీబీ మాజి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 27వ తేదీన హన్మకొండ జి ల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో 1200 ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించబోయే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాల సందర్బంలో జరుపుకుంటున్న రజతోత్సవ బహిరంగ మహా సభకు మండలంలోని ప్రతి గ్రామ ము నుండి కార్యకర్తలు. నాయకులు..స్వచ్ఛందంగా తరలి రావాలి అని కో రారు.ఈ కార్యక్రమం లో మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం,గుట్ట మండల అధ్యక్షులు కర్రే



వెంకటయ్య, మాజి కౌన్సిలర్ బేతి రాములు,రాయపురం నర్సింహులు,మాజి డైరెక్టర్ పత్తి వెంకటేష్,పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, కుళ్ళ వెంకటేష్, గంగాధరి సుదీర్, జుకంటి ఉప్పలయ్య, ఎండీ ఫయాజ్, నంద అయిలయ్య, భరత్,టీంకు, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

*ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపాలిటీ 6 వ వార్డు బహదూర్ పేట లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహదూర్ పేట జై భీమ్ అధ్యక్షులు దొంతుల సరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు సంగి మైసయ్య అధ్యర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అణగారిన వర్గాల జీవితాలలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెలుగులు నింపారని అన్నారు. ఆయన అడుగుతాడల్లో సామాజిక అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో , మాజి డైరెక్టర్ కుండె సంపత్, మాజి కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, దొంతుల ఎల్లేష్,



వట్టిపల్లి సిద్దిరాజు, కుళ్ళ సిద్దులు, నర్సింహులు, పల్లె మహేష్,సంగి నవీన్, చిన్నం వెంకటేష్,దొంతుల నరేష్, పవన్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బా ధ్యతలను,పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద శాసనసభ్యులు జగదీష్ రెడ్డి మందుల సామేల్ ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే అందరికి విద్యాతో పాటు సమాన హక్కులు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి ఆని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎ. మహానీయులను స్మరింస్తూ



మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. అనంతరం పలు సంఘాల నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు వారిని స్ఫూర్తిగా తీసుకొని అందరం ముందుకు నడవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఎస్సీ అభివృద్ధి అధికారి లత డిటిడిఓ శంకర్ డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డి ఆర్ డి ఏ పి డి వివిఅప్పారావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ టీఎన్జీవో సెక్రెటరీ దున్న శ్యామ్ వివిధ సంఘాల నాయకులు చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, అంజాద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## డీజే ల వినియోగంపై కేసులు నమోదు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లాలో డీజే వినియోగంపై నిషేధం ఉన్నది, పోలీసు వారి నిబంధనలను ఉల్లంఘిస్తూ డీజే లు పెట్టినందుకు కార్యక్రమ నీర్వ హాకులపై, డీజే య జమానులపై ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం జిల్లాలో మూడు కేసులు నమోదు చేసినమాని జిల్లా ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో తెలిపినారు. శుక్రవారం రోజున చిలుకూరు మండల పరిధి బేతవోలు గ్రామంలో ఒక పుట్టినరోజు వేడుకల్లో డీజే వినియోగించినందుకు గాను ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు చిలుకూరు పోలీస్ స్టేషన్ నందు కార్యక్రమ నిర్వాహకులు, డీజే యజమానులు మొత్తం 5 గురిపై కేసు నమోదు చేసి డీజే సీజ్ చేయడం జరిగినది. శనివారంరోజున సూర్యాపేట 1వ పట్టణం పోలీసు స్టేషన్ పరిధిలో కస్తూరి బజారు నందు పెండ్లి వేడుకల్లో డీజే లు ఉపయోగించినందుకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగినది. ఆదివారం రోజున సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బలరాం తండ లో పుట్టిన రోజు వేడుకల్లో డీజే ఉపయోగించినందుకు ఇద్దరు డీజే నిర్వహుకులపై కేసు నమోదు చేయడం జరిగినది.

# దేశ అభివృద్ధికి అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారము నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పి నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతి కోసం అంకితమై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేశారని అన్నారు, ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివినారు, విదేశాల్లో విద్యను అభ్యసించారు అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. దేశ అభ్యున్నతికి ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. మహనీయులను స్మరింస్తూ. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. నేడు జిల్లా ఎస్పి గా ఇక్కడ మీముందు కూర్చోవడం కూడా ఆయన చేసిన సేవల ఫలితం, అంబేద్కర్ పేరున స్థాపించిన విశ్వవిద్యాలయంలో చదువుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, ఆర్ ఐ నరసింహ, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబబు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.హెడ్ కానిస్టేబుల్ మృతికి సంతాపంతిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ రాథోడ్ ఆదివారం రోజున అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం నందు సిబ్బందితో కలిసి రమేష్ రాథోడ్ మరణానికి సంతాపం తెలియజేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంభానికి అన్నివిధాల సహకారం అందిస్తామని తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది అందరూ ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఇంటి భోజనానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు, విధులు నిర్వహణ సందర్భంగా వీలును బట్టి భోజనం బాక్సులు వెంట తెచ్చుకోవాలని కోరారు. జిల్లా సిబ్బంది సంక్షేమం పట్ల పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. త్వరలో సిబ్బంది ఆరోగ్యాల పరిరక్షణ కోసం మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన పలు ఫిర్యాదులను జిల్లా ఎస్పీ నర్సింహా పరిశీలించి ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని, ప్రతి పిర్యాదు పై సత్వరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు.

## యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

**.మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి.**

నూతనకల్.. ఏప్రిల్ 14 ప్రభాతవార్త



..యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బూడిద వాసు యాజమాన్యంతో ఏర్పాటుచేసిన రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకుని తమ కాళ్ళ మీద తాము నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండపల్లి సాగర్, యడవల్లి మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య,నాయకులు అనంతుల వెంకన్న,బూడిద శ్రీనివాస్,మొగుళ్ళ రమేష్, బండపల్లి మహేష్,బొడ్డుపల్లి గణేష్,మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

.నూతనకల్.. ఏప్రిల్ 14 ప్రభాతవార్త.

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు అలుపెరగని పోరాటం,కృషిచేసిన మహానుభావుడు, ఆర్థికవేత్త,న్యాయ కోవిదులు, రాజనీతజ్ఞుడు,అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన



కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, అరుణోదయ జిల్లా కార్యదర్శి కంచనపల్లి సైదులు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, సీనియర్ నాయకులు ముప్పాని సుదర్శన్ రెడ్డి, ముండ్ల మల్లయ్య ,గంట కార్తీక్,గడ్డం శీను,జటంగి బాలమల్లు,మల్లయ్య,జానీ పాల్గొన్నారు.

## పదవి రాకుండా అడ్డుకుంటే జానారెడ్డి చరిత్రహీనుడే

తుంగతుర్తి.ఏప్రిల్ 14.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా జానారెడ్డి అడ్డుకుంటే చరిత్రహీను డు అవుతాడనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జానారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేసిన చరిత్ర కోమటిరెడ్డి బ్రదర్స్ ది అని, జానారెడ్డి మంత్రి పదవుల కోసం లెటర్స్ సిఫార్సు చేయడం సరికాదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గా బరిలో నిలిచి గెలిచారని, తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరు బరిలో లేకపోవడంతో రాజగోపాల్ రెడ్డి సతీమణిని నిలబెట్టి కాంగ్రెస్ పార్టీని కాపాడిన చరిత్ర రాజగోపాల్ రెడ్డిది అన్నారు. అధికారంలో లేనప్పుడు జానారెడ్డి పార్టీ కోసం ఏం చేశారో చెప్పాలని, జానారెడ్డి కుమారుల రాజకీయ లబ్ధి కోసమే పార్టీని వాడుకున్నారే తప్ప కార్యకర్తలను పట్టించుకోలేదనిఅన్నారు. జానారెడ్డి కొడుకుల గెలుపు కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ వెన్నం టి ఉన్నది నిజం కాదా అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30సంవత్సరాలుగా ఉన్న నీవు నల్గొండకు ఏం చేయలేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.5ల భోజనం చేసి కేసీఆర్ ను మెచ్చుకున్న చరిత్ర జానారెడ్డిది అన్నారు. భువనగిరి ఎంపీగా గెలిచి ఈ ప్రాంతంలోని పేద ప్రజల కోసం, నిరుద్యోగుల కోసం సేవ చేసిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని, మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని కెపాసిటిని బట్టి వస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా



జానారెడ్డి పద్ధతి మార్చుకొని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెర్వీరాల రాములు, వగలగాని దశరథ, కాసర్ల రాములు, కాసర్ల చంద్రయ్య, నకిరేకంటి అయోధ్య, దాచుపల్లి సతీష్, ఓర్సు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి మంత్రి పదవిపై ఉన్న యాస ప్రజా సంక్షేమంపై లేదు

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న యాస ప్రజా సంక్షేమం, ప్రజల పట్ల లేదని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం దామెర గ్రామ పరిధిలో బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కేవలం ఎమ్మెల్యేగా గెలవడానికే రాజగోపాల్‌రెడ్డి తన సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ఈ ప్రాంత సమస్యలపై అవగాహన లేదని, కేవలం మంత్రి పదవి కోసమే ఆరాపటుడుతన్నాడన్నారు. మంత్రి పదవి లేకపోతే బతకలేడా అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. తానే ముందుండి ఎంపీని గెలిపించుకున్నట్లు ప్రగల్భాలు పలుకుతున్న కోమటిరెడ్డి దమ్ముంటే వెంటనే రాజీనామా చేసి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఇదే విధంగా ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పదవుల కోసం పాటులాడితే ప్రజా ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. కూసుకుంట్ల కార్లకు డిజిల్ పోసి తిరుగుతన్నాడు.. డిజిల్ ఖర్చు వృదా.. మల్లీ గెలువడు అని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నాకు డిజిల్ అవసరం లేదు.. ప్రజల ఆశీర్వాదమే తనకు ఇందరమన్నారు. రానున్న రోజుల్లో మునుగోడు ప్రజల ఆశీర్వాదంతోనే తాను గెలువబోతున్నానన్నారు. అనంతరం




బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ నెల 27న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడులను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె రవికుమార్, దాసోజు శంకరాచారి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ముటుకుల్లోజు దయాకరాచారి, నర్రి నర్సింహా, గడ్డం మురళీధర్‌రెడ్డి, జక్కడి ధన్వంత్‌రెడ్డి, ఊడుగు మల్లేశగౌడ్, రిక్కల భాస్కర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నేటి యువతరానికి డా॥బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని పలువురు నాయకులు పేర్కొన్నారు. చౌటుప్పల్ మండల వ్యాప_ంగా బిఆర్.అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు సప్పిడి సంజీవరెడ్డి, పబ్బు శ్రీకాంత్, చిమ్ముల వెంకట్‌రెడ్డి, దాచెపల్లి విజయ్, కాటెపల్లి నవీన్‌కుమార్, ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బండమీది మల్లేశం, కొరగోని లింగస్వామి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ పర్యవేక్షకులు రాజీవ్‌కుమార్ తదితరులున్నారు. అదే విధంగా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ మన్మదకుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అదే విధంగా సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో వలిగొండ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బోయ లింగస్వామి, ట్రస్టు చైర్మన్ బోయ రామచంద్రం, కట్టెల లింగస్వామి, బొడ్డు శ్రావణ్‌కుమార్, బోయ రాము, ఎర్ర గౌతమ్, ఎర్ర శంకర్, బొడ్డు గణేస్, చింతల సాయిలు, కొరగోని లింగస్వామి, దొనకొండ కృష్ణ, అల్మాసిపేట రామకృష్ణ, నకిరేకంటి శ్రీశైలం, బోయ శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు. అదే విధంగా టిడిపి ఆద్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో సుంకరి జంగయ్య, సిలివేరు రాజు, బోదుల గణేస్, వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, తడక కోటేశ్వర్, అంతటి జంగయ్య, తూర్పాటి శ్రీను,



సాయికిరణ్, బోదుల లింగం, మనోజ్, దీపక్ తదితరులున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో నిర్వహించి అంబేద్కర్ జయంతి వేడుకల్లో మండల కార్యదర్శి గంగదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, ఎండి.పాషా, బండారు నర్సింహా, బొడ్డు అంజిరెడ్డి, బాతరాజు దశరథ, ఎండి.ఖయ్యూంపాషా, బోదాసు వెంకటేశం, ఆదిమూలం నందీశ్వర్, బోయ యాదయ్య, బత్తుల దాసు, చీకూరి ఈదయ్య, గండని లోఈృపతి, రాజు, శివకుమార్, నరేష్, ఎస్‌కె.మదార్, శ్రీను తదితరులున్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, పడమటి మహిపాల్‌రెడ్డి, ఎండి.ఖయ్యూంపాషా, మాజీ అధ్యక్షులు ఊగుడు శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదులు తడక మోహన్, తాడూరి పరమేష్, ఎనమల్లే నాగరాజు, కానుగు వెంకటయ్య, చామట్ల జంగయ్య, రాఘవేంద్ర, శంకర్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# విద్యార్థి దశలోనే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

విద్యార్థి దశలోనే సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని గురుకుల పాఠశాలను 1983-84 పదో తరగతి పూర్వ విద్యార్థులైన బుర్రా వెంకటేశం, కమిషన్ సభ్యులు అమీరుల్లాఖాన్, పాల్వాయి రజిని, రామ్మోహన్‌రావులు సోమవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలను కలియతిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ విద్యార్థులతో గడిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరూ సమయాన్ని చక్కగా వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పద్ధతులను చక్కగా అలవర్చుకుని పాఠశాలకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆలరించాయి. ఇందులో బుర్రా వెంకటేశం రచించిన అమ్మ చేసిన బొమ్మను అనే పాటపై చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్.రమణకుమార్, డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.







# కోమటిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని చెర్వుగుట్టుకు పాదయాత్ర

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం , అధిష్టానం వెంటనే మునుగోడు ప్రజల కోరికను నెరవేర్చాలని ఆకాంక్షిస్తూ చౌటుప్పల్ వ చెందిన బి.య ాదగిరి మండంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయం నుంచి చెరువుగట్టు దేవాలయం వరకు




చేపట్టిన పాదయాత్రకు చౌటుప్పల్‌లో పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎండల దృష్ట్యా పాదయాత్ర చేస్తున్న యాదగిరికి చెరుకు రసాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహా, సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, పాక చిరంజీవి, మైలారం రాఘవేంద్ర, ఉడతల నర్సింహా తదితరులున్నారు.

# రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపిదే అధికారం

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి మహిళా మోర్చా నాయకురాలు తడక సురేఖ అన్నారు. స్థానిక 19వ వార్డులో బిజెపి 45వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సోమవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని



నిర్వహించారు. వేడుకల్లో బిజెపి సీనియర్ నాయకులు దూడల భిక్షంగౌడ్, రామనగోని శంకర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, గోశిక పురుషోత్తం, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, రామనగోని గణేష్, గోశిక నీరిజ, మలిగె రవి, పాశం భరత్, పోలోజు రామాచారి, కడారి ఐలయ్య, రాజపేట అశోక్, గోశిక ధనుంజయ్య, చింతకింది సంపత్, లింగస్వామి, మెగులయ్య, గోశిక నరహరి, తడక ప్రమీల, కేతమ్మ, ముత్తమ్మ, సర్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా యువత పాటుపడాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర సోమవారం పుట్టపాక గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించే అంశాలను విస్మరిస్తున్నారన్నారు. దీంతో యువత చెడు అలవాట్లకు బానిసలౌతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. గంజా, డ్రగ్స్, బెట్టింగ్‌లతో యువత భవిష్యత్తు నిర్వీర్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, దొంతగాని అమరేదంర్, ఎండి.సలీం, రత్నం శ్రీకాంత్, దుబ్బాక జగన్, బోదాసు నరేష్, నరేష్, మహేష్, జి.మహేష్ తదితరులున్నారు.

## అంబేద్కర్ పవిత ఆశయాలను అమలు చేయాలి

మేళ్లచెరువు ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద క్కర్ జయంతి కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక క్కరు శ్రద్ధ చూపాలని అన్నారు. మ ండల పరిషత్ కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో, మేళ్లచెరువులోగల అంబేద్కర్ విగ్రహాల వద్ద పూలమాలలువేసి అంబేద్కర్‌కు నివాళులర్పించారు. మే ళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, కందిబండ, నల్లబండగూడెం,



మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండ, రామాంజనేయతండా గ్రామ పంచాయితీల కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను శ్రద్దగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో ఎస్ఐ పరమేష్,ఎంపివో మహ మ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు వపన్‌కుమార్,షేక్ మోసిన్,పందిళ్లపల్లి గురువారెడ్డి,కొత్త ఉపేందర్,షేక్ ర షీద్,బండి రామ కృష్ణ,బానోతు సునిత,కాంపాటి వెంకటేశ్వర్లు,దొంతగాని శ్యాంకు మార్,గోరుగంటి దీప్తి,చక్కెర రాజశేఖర్‌రెడ్డి,కొట్టె పద్మసైద ేశ్వరరావు,గాయం గోపిరెడ్డి, చాగంరెడ్డి పద ్మ గోవిందరెడ్డి,కాకునూరు భాస క్కర్‌రెడ్డి,శెట్టి రామచంద్రరావు,ఇరిగెల రామకృష్ణారెడ్డితోపాటు అన్ని శాఖల అధి ్కారులు,గ్రామ పంచాయితీల కార్యదర్శు లు,ప్రభుత్వ సిబ్బంది,మాజీ ప్రజాప్రతినిధులు,అన్ని పార్టీల నాయకులు,దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు హక్కులను కల్పించారు

అడ్డగూడూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపొందించి అన్ని వర్గాల ప్రజలకు హక్కులను కల్పించారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని గోవిందపురంలో ఆ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం అన్ని పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ఇతర దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ జడ్పీటిసి జ్యోతి అయోధ్య, నాయకులు జోసెఫ్, ఆంటోని, సత్యం గౌడ్, చిన్నప్ప, బాలశౌరి, పాండు, బాబు మహాజన్, అరవింద్, కిరణ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వంగూరి నరసింహ, వంగూరు పేతురు, బుర్రు అనిల్ కుమార్, పెరిక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్ లో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.అగ్ని నివారణ పట్ల అవగాహన పెంచుదాం సురక్షి త భారతాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు జన సమూహం ఉండే ప్రాంతాలలో అగ్ని ప్రమాద నివారణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేయాలన్నారు.అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మోనం పాటించారు. ఇదే శాఖకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి, జానయ్య, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాతుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

తుంగతుర్తి.ఏప్రిల్14. ప్రభాత వార్త



తుంగతుర్తిబార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం జూనియర్ సివిల్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనపర్తి జ్ఞాన సుందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం దశలో నే అంటరాని తనాన్ని చవిచూశాడ అని అన్నారు.తోటి విద్యార్థులు అందరు బెంచిల మీద కూర్చొని చదువు కుంటే, అంబేద్కర్ మాత్రము తరగతి గది బయట కూర్చొని చదువుకున్నాడు అని అన్నారుఅంబేద్కర్ అనుభవించిన కష్టాలు, నష్టాలు, అవమానాలు నా జాతి ప్రజలకు రాకూడదని భారత రాజ్యాంగం లో విద్యాహక్కు జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కులు కల్పించిన గొప్ప మహనీయుడు అని. అదేవిదంగా అంటరాని తనం నేరం అని కూడ పొందుపర్చాడు. అని అన్నారుఏ దేశం అయితే బడికి,గుడికి విద్యకు వికాసానికి దూరం చేసిందో ఆ దేశానికి రాజ్యాంగం అందిం చిన వ్యక్తిడాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని అన్నారుఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ లీదీ ఫర్వీన్, జాయింట్ సెక్రెటరి రవికుమార్, సీనియర్ న్యాయవాది చంద్రమోళి, కార్యవర్గ సభ్యులు వజీర్ నాగారాజు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఏప్రిల్ 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈకార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ,శివద నుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నరి ్సంహారెడ్డితోపాటు ధర్మకర్తలు,అధిక సంఖలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



దామరచర్ల మండలం వాడపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 పదవ తరగతి విద్యనభ్యసించినపూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులుమాట్లాడుతూ తమకు విద్యాబుద్దులు నేర్పి, సమాజంలో తమకంటూ ఒక గుర్తింపును తీసుకొచ్చిన దేవాలయంలాంటిపాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. పాఠశాలలో చదువుకొని 33 ఏళ్ల తర్వాత వారంతా ఒక్కటిగాసమ్మేళం జరుపుకోవడం ఎంతో మందికి స్నేహపూర్వక భావాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నూకపంగ కాశయ్య, రాజ్యలక్ష్మి, జహంగీర్, జె.కాశయ్య,వెంకటేష్, రశీద్‌బేగం పాల్గొన్నారు.

## ప్రముఖులను కలిసిన డిసిసి వైస్ ప్రెసిడెంట్ యాస జనతా రెడ్డి.

.నూతనకల్.. ఏప్రిల్ 14 ప్రభాతవార్త



..మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఇటీవల డిసిసి వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన యాస జనతా రెడ్డి సోమవారం గాంధీభవన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మద్దిరాల/ ఏప్రిల్ 14 :ప్రభాత వార్త:

మండల పరిధిలోని మామిళ్ళ మడవ గ్రామానికి చెందిన కొంపెల్లి అనిల్ తండ్రి లింగమల్లు తన సొంత ట్రాక్టర్ టీజీ 29 2230 నెంబర్ గల ట్రాక్టర్ తో పాలేరు వాగు నుండి పీర్యతండకు అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రావణ చేస్తుండగా పీరియ తండ వద్ద ట్రాక్టర్ ను పట్టుబడి చేసి కేసు నమోదు చేయబడిందని ఎస్ ఐ వీరన్న తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే అట్టివారుపై కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడును తెలిపారు



## మామిడి తోటల పరిశీలమోతె

మోతె..ఏప్రిల్ 14 ప్రభాతవార్త..

ఈదురు గాలులకుదెబ్బతిన్న పండ్ల తోటలను ఉద్యానవన శాఖ అధికారులు సోమవారం మండల పరిధిలోని రాఘవపురం క్రాస్ రోడ్ వద్ద రైతు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మామిడి తోటను పరిశీలించారు. రాత్రి వీచిన ఈదురు గాలులకు నిమ్మ, మామిడి తోటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట ఈదురు గాలులకు నేలపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు అధికారుల ఎదుట వాపోయారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అనిత, మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , ఏ ఈ ఓ ప్రియాంక తదితరులు ఉన్నారు.

## చాట్ల ముత్తయ్య,కుచనపల్లి రామచంద్రుల మృతి బాధాకరం

యాదవ్‌మోతె.. ఏప్రిల్ 14 ప్రభాత వార్త..

.బిఆర్ఎస్ నాయకులు చాట్ల మధు తండ్రి ముత్తయ్య మరియు కుచనపల్లి రామచంద్రు ల మృతి బాధాకరం అని ..బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మోతె మండలం రావిపహడ్ గ్రామానికి చెందిన చాట్ల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసిఅర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోటేష్, మండల నాయకులు రామ్ రెడ్డి, కోడి లింగయ్య, సురేందర్ రెడ్డి, కాంపాటి వెంకన్న, దేవుల, గ్రామ శాఖ అధ్యక్షులు బాల ఉపేందర్, నాయకులు ప్రభంజన్ , దిలీప్, వడ్డే ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గట్టు మైసమ్మ జాతర

## వేలాదిగా తరలివచ్చిన భక్తులు

## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

## ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

*... బొమ్మలరామారం ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



: కొంగు బంగారంగా కొలిచి కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరొందిన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని గ్రామ శివారులో వున్న స్వయంభుగా కొలువై ఉన్న గట్టు మైసమ్మ జాతర ఆలయ కమిటీ చైర్మన్ పండుగ రాజు ముదిరాజ్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు కొంగుబంగారంగా కొలిచే మైసమ్మ తల్లికీ ఉదయం నుండి గణపతి పూజతో మొదలై అమ్మవారికి అభిషేకాలతో పుణ్య స్నానం చేయించి అమ్మవారికి పూజలు నిర్వహించి అలంకరణ చేసి అఖండ దీపారాధన తో అమ్మవారిని కొలిచారు. అమ్మవారి గుడి సైతం పూలమాలలతో. కాంతుల వెరిజల్లే విద్యుత్ కాంతుల్లో చక్కగా అలంకరణ చేశారు. బండ్ల బోనాలతో అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. రంగారెడ్డి జిల్లా మేడ్చల్ జిల్లా హైదరాబాద్ జిల్లా నుండి వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఒక్కరోజు జరిగే ఈ మహా జాతరకు వేలాదిగా భక్తులు రావడంతో మండల కేంద్రం జనాలతో కిక్కిరిసిపోయింది. హైదరాబాదుకు అతి దగ్గరగా ఉండడంతో ముఖ్యంగా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న గట్టు మైసమ్మ తల్లి జాతరకు వేలాదిమంది భక్తులు రావడం విశేషం. యువజన సంఘాల నాయకులు జాతర కు వాలంటీర్లు గా పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నారు. ఎండాకాలం కావడంతో వేసవి తాపానికి తట్టుకోవడానికి మంచినీళ్ల సౌకర్యం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

### .. మైసమ్మ తల్లి గుడి అభివృద్ధి కృషి చేస్తా

బీర్ల కొంగుబంగారంగా కొలిచే గట్టు మైసమ్మ తల్లి గుడి అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తారని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు మైసమ్మ జాతర సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ ఛైర్మెన్ కమిటీ డైరెక్టర్లు ఆలేరు ఎమ్మెల్యేను ఘనంగా ఆహ్వానించి అమ్మవారిని దర్శన భాగ్యం కలిగించి ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారి ప్రసాద కౌంటర్ ను ప్రారంభించారు... జాతరకు ఎస్సై శ్రీశైలం ఆధ్వర్యంలో పట్టిష్ట బందోబస్తు: గట్టు మైసమ్మ మహా జాతరకు ఒక్కరోజు జాతర కావడంతో వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆధ్వర్యంలో ఇద్దరు ఏయేసుఐ 26 మంది కానిస్టేబులు నలుగురు మహిళ కానిస్టేబులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు... అమ్మవారి జాతరలో ప్రముఖులు దర్శించుకున్నారు : ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్. ఏపీ ఎక్స్లూజివ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐలేని వెంకటేశ్వర్ రెడ్డి. ఎమ్మార్వో శ్రీనివాసరావు. ఎంపీడీవో రాజా త్రివిక్రమ్. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్థమడుగు రాజేష్ పైలెట్. పి ఎస్ సి ఎస్ చైర్మన్ బాల నరసింహ యాదవ్. మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్. బిజెపి మండల శాఖ అధ్యక్షులు వినోద్ తదితరులు దర్శించుకున్నారు...

# అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలి

*మేళ్లచెరువు ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో సోమవారం జరిగిన జాతీయ అగ్నిమాపక వారోత్సవముల ప్రారంభ సభలో మై హోం డైరెక్టర్లు జూపల్లి రంజిత్ రావు, పాండే లు మాటాడుతూ అగ్నిప్రమాదాలు జరగకుండా భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలని పిలుపునిచ్చారు. నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ ఇచ్చిన స్లోగన్ అగ్ని నిరోధక భారతదేశం గురించి సుదీర్ఘంగా వివరించారు. ఉద్యోగులు, కార్మికులు కుటుంబాల సభ్యులు అగ్ని ప్రమాదాల నివారణకు ముఖ్యంగా ఎండాకాలంలో అన్ని జాగ్రత్తలను, భద్రతా సూత్రాలను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ భద్రతా సూత్రా ల కరపత్రాలను ప్రతి ఒక్కరికీ అందజేశారు. జ్యోతి ప్రజ్వలన నిర్వహించి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు తోపాటు అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కుంటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ అశయాలు సాధిద్దాం

## ఎమ్మెల్యే బిఎల్అర్

## -ఏరియా అసుపత్రిలో పండ్లు పంపిణీ..పట్టణంలో భారీ ర్యాలీ

*మిర్యాలగూడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*





బడుగు బలహీనవర్గాల అశాజ్యోతి, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అశయాలు సాదిద్దామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొనిమాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కర్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండిర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుదీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, 25వ వార్డు



ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిబెజ్జం సాయి, నాయకులు ధనావత్ భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ అసుపత్రిలో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని గాందీనగర్ మాజీ కౌన్సిలర్, అణగారిన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఉబ్బపల్లి కాశయ్య, ధైద కాశయ్య, గూడపురి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పులసైదులు, చిన్నపంగు శ్రవణ్ రామకృష్ణ(అర్‌కె), ధైద శ్రీను, శివమణి, మురళీ, ధైద రవికుమార్, మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక మిర్యాలగూడ ఎస్సీ ఉద్యోగులసంక్షేమ సంఘం కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాడి రాజు, మట్టయ్య, సిహెచ్ గోపయ్య, పరిక వెంకటేశ్వర్లు, బూరుగు వెంకులు, జ్ఞాన ప్రకాష్, పెరుమల్ల నర్సయ్య, నాగటి జోసఫ్, మడుపు సైదులు, బాలస్వామి, గొర్రె బద్రి, మదు, నల్లమేకల వెంకటేశ్వర్లు, నక్క రాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ నుండి అంబేద్కర్ యుజన సంఘం అధ్వర్యంలో ర్యాలీగా కోలాటలు, బాణాసంచాతో బయులుదేరి అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం స్టీరింగ్ కమిటి సభ్యులు ధైద సత్యం,కత్తులసూర్యనారాయణ, యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు ధైద శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, అకారపు సైదులు, వెల్ఫేర్ ధైద శ్రీనివాస్, రేవూరి వీరప్రతాప్, పోలేపాక సురేందర్, ఉబ్బపల్లి శంకర్, జోజి, ధైద రాజీవ్, నాగేందర్,కుమారి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి భారతీయు జనతా యువమోర్చా రాష్ట్ర అధికారప్రతినిధిచిల్లంచర్ల అభి అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అయన వెంట బిజెవైఎం అధ్యక్షులు బాజీపాక శంకర్, జనరల్ సెక్రటరీ మేడి నవీన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డిలున్నారు. ధైద సైదులు తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాములూరి రంగారావు,మండల అద్యక్షులు నామ అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు ముద్దం నాగరాజు, గ్రామ కార్యదర్శి జగదీష్, నిర్వహకులు నీరుడు శివ,సందీప్, తేజ, అనిల్. పవన్, మహేష్, పురం జానయ్య, కొండా సోమయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అంబేద్కర్ విగ్రహానికి బిజెపి ఎస్సీ మోర్చరాష్ట్ర కార్యదర్శి ఎడ్ల రమేష్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన స్టీరింగ్ కమిటి సభ్యులు పరంగి శ్యామ్‌కుమార్, అదే విధంగా అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సిపిఐ పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న, ఎండి సయ్యద్, లింగానాయక్, జిల్లా యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, ఎర్రబోతు పద్మ,రహీం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగాఅడవిదేవుపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాతంగి రమేష్, కార్యాలయ సూపరింటెండెంట్

అమీర్‌అలీ, సహాయకులు వెంకట్‌రెడ్డి, శంకర్‌చారి, ఉమామహేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బిఅర్ఎస్‌పార్టీ అధ్వర్యంలో..

మిర్యాలగూడ పట్టణంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి

మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన

సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, ఎండి మగ్ధూంపాషా, ఎండి షోయబ్, చౌగాని బిక్షంగౌడ్, శ్రీరాంరెడ్డి,పునాటి లక్ష్మినారాయణ, తిరందాసు విష్ణు, సైదాచారి, గంగుల బిక్షంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి



కోదాడ, ఏప్రిల్ 14 ,ప్రభాతవార్త

:రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు సోమవారం అనంతగిరి మండలం పరిధిలోని చనుపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం కల్లాలను, పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వడగండ్ల వాన రావడంతో వరి ధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు ఆరుగాలం అప్పులు చేసి పండించిన పంట అకాల వర్షానికి ధాన్యం తడిసి అన్నదాతలు హరిగోశపడుతూ ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు టార్పాలిన్ పట్టాలు అందచేయకపోవడం, తేమ శాతం ఉందంటూ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతుల అయోమయానికి గురవుతున్నారు. రైతుల నుండి తడిసిన ధాన్యాన్ని తేమ శాతం లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు దూరం కావడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులు వద్దకు ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతుల కల్లాల వద్దకే వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు కలకొండ భిక్షం గోపతి గోపయ్య గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి భారతదేశ దిక్సూచి డాక్టర్ అంబేద్కర్

మునగాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండలపరిధిలోని కలకోవ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని నేలమర్రి జై భీమ్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరిగినది.సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థుల ుగా మునగాల సి.ఐ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, లు వారు మాట్లాడుతూ, భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన అనేక అనగారిన వర్గాలకు రాజ్యాంగం ద్వారా హక్కుల్ని కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అందరికీ విద్య వైద్యం ఉచితంగా అందించాలని ఉపాధి కల్పించాలని ప్రతి ఒక్కరు కూడా చదువుకొని రాజ్యాంగ హక్కుల ద్వారా అందరు ఎదగాలని కోరుకున్న




మహనీయుడు అని అన్నారు. గ్రామ ప్రజలందరూ మహనీయుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ఆశయాన్ని ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళిఅర్పించినట్లుగా నిజమైన అంబేద్కర్ భావాలు కలవారని అని అన్నారు, సభ అనంతరం నూతనంగా ఉద్యోగం పొందిన నగరికంటి త్రివేణి,పాతకోట్ల ప్రవళిక, సిర్ర శ్రీను,కుడుముల లింగయ్య,లకు మరియు వారి తల్లిదండ్రులకు అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువా,బొకే,లతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో కలకోవ గ్రామ స్పెషల్ ఆఫీసర్ బుంగరాజు, పంచాయతీ సెక్రెటరీ దొంగరి సైదులు,ఎం.ఎస్.పి.జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు సిర్ర శ్రీనివాస్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు,ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను,సిపిఎం పార్టీ మండలకమిటీసభ్యులు మండవ వెంకటాద్రి,నాగార్జునపు నరసింహచారి, బీసీ సెల్ నాయకులు సుంకరి శ్రీనివాసరావు, స్వేరో మునగాల మండలఅధ్యక్షులు గద్దల మోహన్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సిర్ర గణేష్, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాతకోట్ల బాలయ్య, అంబేద్కర్ యువజనసంఘంసభ్యులు మునగలేటి విగ్నేష్, చిర్రా అంజి,పాతకోట్ల విక్రమ్, మునగలేటి మహేందర్,చిర్రా విజయ్,మంద రాజేష్, బచ్చలకూరి రాజేష్,బచ్చలకూరి సత్యం, పాతకోట్ల కోటేష్, పాతకోట్ల ప్రభాస్, సిర్రవిక్రం,పాతకోట్ల గోవర్ధన్, ఉప్పరి వంశీ, ఉప్పరి భరత్, గద్దల బుషి, గ్రామపం చాయతీ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా వాడవాడన ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మునగాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ దాదాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన వాడవాడనా ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మరియు కార్యాలయ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, మండల కేంద్రంలోని సీఐ కార్యాలయంలో స్థానిక సీఐ రామకృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మునగాల పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ కంది బండ సత్యానారాయణ, మరియు మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యాలయాల నందు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు మరియుపంచాయతీ కార్యదర్శులు, వివిధప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి



ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం, ఎమ్మార్పీఎస్, దళిత, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి స్వీట్లు పంచుకుని జయంతి వేడుకలు నిర్వహించారు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు ఆయా గ్రామాల రాజకీయ నాయకులు ప్రజా సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు, మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ కంది బండ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కాసర్ల శ్రీను, కె ఇదా రావ్, గంధం సైదులు, బిఆర్ఎస్ నాయకులు ఉడుంకృష్ణ,లక్య నాయక్, ఎల్ పి రామయ్య బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, మరియు ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు దళిత సంఘాల ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్తు తీగలు తగిలి ఎద్దు మృతి

అడ్డగూడూరు, ఏప్రిల్ 14 ప్రభాత వార్త:

విద్యుత్తు తీగలు తగిలి ఎద్దు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని చౌళ్ళరామారంలో గ్రామంలో సోమవారం జరిగింది. పోగుల నర్సిరెడ్డి పశువులను మేత కొరకు తన వ్యవసాయ భూమిలోకి వదిలాడు. మేతమేస్తూ ఓ ఎద్దు బోరు మోటార్ విద్యుత్ సరఫరా కోసం వేసుకున్న సర్వీస్ వైర్ తీగలు అక్కడికక్కడే మృతి చెందింది.




## చెత్తాచెదారంతో పేరుకుపోయిన డ్రైనేజీ

మునగాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మునగల మండల కేంద్రంలోని తొమ్మిదో వార్డు ముత్యాలమ్మ గుడి బజార్లో చెత్తాచెదారంతో డ్రైనేజీ పాడుపుకున్నప్పటికీ గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ప్రజల ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. కాలువలో చెత్త పేరుకుని దుర్వాసన వెదజల్లుతుం దని, దీంతో డ్రైనేజీ నీరు కూడా సక్రమంగా పోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉంటే దోమల బెడద తీవ్రంగా ఉండి అనారోగ్య బారిన పడుతున్నారన్నారు. దీనిపై పంచాయతీ సిబ్బందికి చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని వాపోయారు. గతంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అజమాయిషితో నిర్వహిస్తున్న పనులు ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్వహణలో కుంటుపడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అపరిశుభ్రత వాతావరణం లో ఉన్న దాన్ని శుభ్రం చేసి ప్రజా ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

## వర్షానికి తడిసిన, నేలరాలిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలి



మునగాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మునగాల మండలంలో ఆదివారం రాత్రి భారీ గాలి దుమారం వర్షం అకస్మాత్తుగా కురిసిన వర్షానికి నేలరాలిన ధాన్యాన్ని కల్లాల వద్ద తడిసిన వరి పంటను రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని బి ఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉడుం కృష్ణ డిమాండ్ చేశారు, సోమవారం మండల కేంద్రంలో వర్షం నీటిలో తడిసిన వరి ధాన్యాన్ని వర్షానికి నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 60!! కోతలు పూర్తయిన నేటికీ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక్క గింజ కూడా కొనుగోలు చేయకపోవడంతో, ప్రైవేటు రైస్ మిల్లర్స్, దళారులు కమిషన్ దారులు సిండికేట్ గా ఏర్పడి రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర లేకుండా క్వింటాలుకు 1400 రూపాయల నామమాత్రపు రేటుకు కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు మరోకవైపు అకాల వర్షంతో అన్నదాత ఆరుగాలం పండించిన పంట వర్షపు నీటిలో తడిసి కొట్టుకుపోయి, పంట పొలంలోనే పైరు నేలకొరిగి పొలంలోనే వడ్లు నేలరాలి స్థానిక రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని లేకపోతే రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, లక్య నాయక్,ఎల్పి రామయ్య, గద్దంలింగయ్య, చీకటి శ్రీను, వేట శివాజీ, నరసింహారావు, రాజేష్, నవీన్ రెడ్డి, నాగబాబు, చిరంజీవి, నవీన్, ఎల్పి .వెంకయ్య, లక్ష మ్మయ్య, గురుమూర్తి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎస్ఐ జి. అజయ్ కుమార్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో మాల మహానాడు కార్యాలయం వద్ద మండల మాల మహానాడు అధ్యక్షుడు కొమ్ము రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యస్ఐ ప్రారంభించారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కన్వీనర్ గుజ్జా అంజి, మాల మహానాడు మండల మహిళా అధ్యక్షురాలు నోసిన లావణ్య, మండల ప్రధాన కార్యదర్శి బూరుగడ్డ థామస్, ఉపాధ్యక్షులు కామల్ల ప్రభాకర్,కలుతిరిపి గురుస్వామి, మాల మహానాడు నాయకులు కొమ్ము కిరణ్, నరేష్, వెంకటేశ్వర్లు, జేసుబాబు,బూరుగడ్డ రత్నకుమారి,వివిధ పార్టీల నాయకులు,మాల

# మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*గుండాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

గుండాల మండలంలోని వివిధ గ్రామాల తో పాటు మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్స వాళ్లు అధికారికంగానిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో దేవేందర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనమందరం భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి నెంబర్ కునగల్ల మల్లేశం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం దశరథ, డిప్యూటీ తాసిల్దార్ నీలిమ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారుపెద్ద పడిశాల లో..రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు .మండలంలోని పెద్దపడిశాల గ్రామంలోకోలాట బృందాలతో డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో భారీర్యాలీనిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపడిశాల అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు గుడెల్లి మహేష్ ,అల కొండలరావు ,బందెల యాదగిరి ,ఉపాధ్యక్షులు ఎర్ర పరశురాములు, ఉప్పుల కేశవులు, మాజీ సర్పంచ్ జంపాల కొమురయ్య ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు



ఆకులు ఆంజనేయులు,మాజీ ఉప సర్పంచ్ బందెల ప్రమోద్ ,కోలాటం బృందం కళాకారులు తదితరులు పాల్గొన్నారుబిజెపి ఆధ్వర్యంలో... మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత మోర్చామండల అధ్యక్షుడు చేడనాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పింగళి విజయ భాస్కర్ రెడ్డి ,దళిత మోర్చా జనరల్ సెక్రెటరీ అల్వాల ప్రశాంత్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి తోటకూర శ్రీకాంత్ ,బీజేపీ సీనియర్ నాయకులు వెంపటి సురేష్ ,లగ్గాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# కుమ్మరి కుంట్ల సాయిలు మరణం సిపిఐ కి తీరని లోటు

*గుండాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



మండలంలోనిఅనంతారం గ్రామంలో చనిపోయిన కుమ్మరి కుంట్ల సాయిలు మృతి సిపిఐ పార్టీకి తీరం లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. సోమవారం ఆయన సాయిలు కుటుంబ సభ్యులను అనంతారం గ్రామంలో పరామర్శించిఆయన మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిలు తెలంగాణ సాయుధ పోరాటంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పోరాట ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదిసాయిలు ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే .హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు జి. మోహన్ రెడ్డి, శాఖ కార్యదర్శి స్వామి ,చంద్రయ్య, జోలం కొమురయ్య, జి రామచంద్రు, పడకండి సత్యనారాయణ చారి, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*బీబీనగర్,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*



బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొండమడుగు, అన్నం పట్ల, వెంకిర్యాల చిన్న రావులపల్లి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్నం పట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలను గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాడిగళ్ల బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు, మాజీ సర్పంచ్ లు కడెం లతా రాజేష్ బాబు, శివగల్ల ఇస్తారి, మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, నాయకులు చింతల సుదర్శన్ రెడ్డి వాకిటి చంద్రశేఖర్ రెడ్డి రమేష్ గౌడ్, గాండ్ల బాలరాజు, శ్రీనివాస్ గౌడ్, కొండల్ గౌడ్, సాయిప్రసాద్, నీలం లక్ష్మయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నగల్ల అశోక్, వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*మోత్కూర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



మోత్కూర్ వ ఍ని ్ర పా లి టీ,మండల కేంద్రంలో, అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా ని ర్వహిం చారు అం బేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి టిఆర్ఎస్ పార్టీ ఆ ధ్వర్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పో న్నబోయిన రమేష్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, స్థానిక ఇంచార్జ తహసిల్దార్ ఉపేందర్, భాజపా ఆ ధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గూడెపు మధుసూదన్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేశు, తెలంగాణ పిసిసి నాయకులు చెడే మహేందర్, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాలడుగు గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నరసయ్య, మున్సిపల్ కమిషనర్ సతీష్,ఎంపీడీఓ నాయక్ 108 యూనియన్ జిల్లా అధ్యక్షులు తొంట భాస్కర్, ఆర్ఎంపీ డాక్టర్ జిల్లా నాయకులు కోకభిక్షం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చేడేరఘుపతి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం నరసింహ, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, కొనతం యాకోబు రెడ్డి, దబ్బేటి శైలజ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు గడవు పొడిగించాలి

*బీబీనగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యువతకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తులు కడువును పొడిగించాలని.బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ ప్రభుత్వానికి కోరారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ ఆయఈనెల 12 నుంచి 14 వరకు వరుసగా సెలవులు ఉన్నాయని సర్వర్ బిజీ పేరుతో వెబ్ సైట్ కూడా ఓపెన్ కావట్లేదని అర్ధరాత్రి వరకు యువత పడిగాపులు కాస్తున్నారన్నారు. ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. రెవిన్యూ అధికారులు కుల ఆదాయం సర్టిఫికెట్లు దరఖాస్తుదాలకు త్వరగా అందించాలని కోరారు. అర్హులైన యువతకు పాదదర్శకంగా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న రేవంత్ రెడ్డి

*వంగపల్లి బొమ్మలరామారం ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ గ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రం లో దళిత బందు స్థానం లో అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షలు అందిస్తామని చెప్పి కనీసం ఎస్సీ కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ,బీసీ కార్పొరేషన్ల పేరుతో రుణాలు మంజూరుకి అప్లికేషన్ పెట్టుకోమంది దానికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయకుండా మోసపూరిత హామీలు తో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దీని వల్ల చాలా మందికి అప్లికేషన్ చేసుకునే వీలు లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మైలారం సంజీవ ముఖ్య అతిథులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ మాదిగ బోనం కూర మల్లేష్ మైలారం జంగయ్య మాదిగమైలారం సుదర్శన్ మాదిగఊట్ల రమేష్ మాదిగ ఊట్ల నాగేష్ మాదిగమైలారం నరసింహ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా పూర్ణగిరి శ్రీలక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్షి ్మ నరసింహ స్వామి వారి వార్షిక బ్రమోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షి ణ అనంతరం స్వామివారి మూలవిరాట్ కు అభిషేకాలు, సుదర్శన లక్షి ్మ నరసింహ హోమం నిర్వహించారు.10 గంటలకు మేళతాళాలతో పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్షి ్మ నరసింహ స్వామివారి కళ్యాణమహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ గౌడ్ పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ స్వామి వారి కల్యాణంలో నేను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, దాతల సహకారంలో కళ్యాణం గొప్పగా నిర్వహించారని అభినందించారు. ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవంలో దాదాపు 5 వేల మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. బ్రమోత్సవాల్లో ఆలయ భద్రతకు, ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా చుసిన భువనగిరి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన దాత మొసలి ఉదయ్ కుమార్ రెడ్డి దంపతులు,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, నందనం మాజీ ఎంపీటీసీ మట్ట పారిజాత శంకరబాబు గౌడ్, రావి సురేష్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు సురపంగ పద్మ నర్సింహ, ఎల్లంల జంగయ్య యాదవ్, బత్తిని సుధాకర్ గౌడ్, పబ్బుతి ఉప్పలయ్య, ఎల్లంల వెంకటేష్ యాదవ్,



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట బాలకిషన్ గౌడ్, గుడి సేవకులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

## ఎమ్మెల్యే మందుల సామిల్

*తుంగతుర్తి ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ స్ఫూర్తితోటే తెలంగాణ ప్రభుత్వం సన్నపడ వర్గాలకు పలుసంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతి కోసం అంకితమై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేశారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని ఆయనను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం పరితపించిన మహా వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఎండిఓ శేష్ కుమార్ మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ రాష్ట్ర కాంగ్రెస్ యూత్ కార్యదర్శి కొమ్ము జోహారు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నాల సుజన్ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యువజన కాంగ్రెస్ నాయకులు గంగరాజు మాచర్ల అనిల్ జలంధర్ పురుషోత్తం అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

*మద్దిరాల/ ఏప్రిల్ 14 :ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బర్పటి ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిల్లమల్లు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాక అమృత మల్లు, కొమ్ము వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, తాళ్ల పెల్లి సురేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు సుల్తాన్ నరేష్, సేవల మండల అధ్యక్షుడు వల్లపు రమేష్, ఉబ్బని రఘుపతి, ఏల్లు మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు శ్యామ్ రెడ్డి, నల్ల మాస ఉపేందర్, దగ్గుల మల్లయ్య, కోడి శ్రీశైలం, రేటినేని వినోద్, మోడెం ఉపేందర్, కాశయ్య,అనిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవదు

*తుంగతుర్తి.ఏప్రిల్ 14. ప్రభాతవార్త*



మత్తు రైత సమాజ స్థాపన కొరకు తన వంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల గోరంట్ల గ్రామ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ సోమవారం మండల కేంద్రంలో జరిగే వారాంతపు సంతలో యువతకు.ప్రజలకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ తన వంతు కృషి చేస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యపానం. తూమపానం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు.నో డ్రగ్స్ సేఫ్ లైఫ్ అంటూ కరపత్రాలతో చేతిలో మైకు పట్టుకుని విచిత్ర వేషధారణలతో వినూతనంగా ప్రచారాన్ని నిర్వహిస్తూ యువతను మేలుకొలుపుతున్నాడు

## సింగరేణిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

*. సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కిష్టారం ఓసి లో ప్రాజెక్టు అధికారి ఎంవీ నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ సమాజంలోని అణగారిన బడుగు బలహీనవ పేద వర్గాలకు కార్మికులకు ఆయన చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు.

## వరి పంట పొలాల పరిశీలన

*అడ్డగూడూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన వరి పంట పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. సోమవారం చిర్రగూడూరు, కోటమార్తి, జానకీపురం గ్రామాల్లో 100 ఎకరాల వరకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా వేసినట్లు ఏవో పాండురంగ చారి తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈఓ అక్షర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

*సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సత్తుపల్లిలో సోమవారం బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు, జై బాబు జై భీమ్ జై సం వేదాన్ పై ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు చల్లగుల్ల నరసింహారావులుపూలమాల వేసి ఆ మహనీయుడికి నివాళులర్పించారు. అనంతరం వారు రాజ్యాంగ పరిరక్షణ ప్రదర్శనను ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ మహాత్మా గాంధీ వారసత్వాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లేనని వారన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని ఆనంద్ బాబు నరసింహారావు చెన్నారావు లు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పింగళి శామ్యూల్ కమల్ పాషా ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## పంట పొలాలకు తృటిలో తప్పిన ప్రమాదం

*అడ్డగూడూరు, ఏప్రిల్ 14 ప్రభాత వార్త:*




ఉపాధి హామీ కూలీలు వేసిన మంటతో నిప్పురవ్వలు చెలరేగి భారీ మంటలు ఎగిసిపడి సమీపంలోని వారి పొలాలకు వ్యాపిస్తుండగా అధికారుల అప్రమత్తతో తృటిలో ప్రమాదం తప్పింది. మండలంలోని చౌల్లరామారం గ్రామ చౌటకుంట చెరువులో ఉపాధి హామీ పనుల్లో భాగంగా చాపల చెరువు కొరకు మట్టితో తవ్వకాల్లో తొలగించిన కంపచెట్లకు సోమవారం కూలీలు మంట వేసి చల్లారిందని ఇంటికి చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో నిప్పురవ్వలు చెలరేగి పక్కనే ఉన్న చెట్ల పొదల్లో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాడంతో గమనించిన స్థానిక రైతు ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం అందించాడు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న వారు మంటలు ఆర్పే ప్రయత్నంతోపాటు మోత్కూర్ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది చేరుకొని పూర్తిగా మంటలు ఆర్పేశారు. దీంతో సమీపంలో కోత దశలో ఉన్న పొలాలకు పెద్ద ప్రమాదం తప్పింది.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

*భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి*

భువనగిరి ,ఏప్రిల్ 14 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

